జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 13 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## భూకంపాల నివారణ
# కోర్టు పనా?

- పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- భూకంపాల నష్టంపై దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- 'అందరినీ చంద్రుడిపైకి తరలించాలా?' అంటూ ఘాటుగా ప్రశ్నించిన ధర్మాసనం
- మన దేశాన్ని జపాన్‌తో పోల్చడం సరికాదని హితవు
- ప్రభుత్వ విధానాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన కోర్టు



## రాహుల్‌గాంధీ ఒక అబద్ధాల దుకాణం

- అధికార బీజేపీ విమర్శలు
- రాహుల్‌గాంధీ తనను తాను ఒక అబద్ధాల దుకాణంగా నిరూపించుకుంటున్నారు
- కాంగ్రెస్ తీరును ఎండగడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బిత్తరపోయారు

# విశాఖలో కాగ్నిజెంట్




- కాగ్నిజెంట్‌తో పాటు 8 సంస్థలకు ఇవాళ భూమి పూజ చేశాం
- భవిష్యత్తులో విశాఖ క్యాంపస్‌లో 1 లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలి
- కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం**

'కాగ్నిజెంట్ టెక్నాలజీ' ఇప్పుడు విశాఖపట్నంలో అడుగు పెట్టిందని, భవిష్యత్తులో విశాఖ క్యాంపస్‌లో 1 లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కార్యాలయ నిర్మాణానికి సీఎం చంద్రబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఇన్ హౌస్ కంపెనీగా ఉన్న కాగ్నిజెంట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోంది. - మిగతా 3లో



## కాగ్నిజెంట్ రావడం చారిత్రాత్మక మైలురాయి

- కాగ్నిజెంట్ సహా పలు ఐటీ కంపెనీల శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్
- విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు మారతాయి
- 2025 లో దావోస్ కలిసి కాగ్నిజెంట్‌ను విశాఖకు ఆహ్వానించాం
- ఇప్పుడు మళ్లీ దావోస్ కు వెళ్లకముందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించింది.

**విశాఖపట్నం**

అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టటం చారిత్రాత్మక మైలురాయి అని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీల శంకుస్థాపన కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. - మిగతా 3లో

## విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేం

- పండుగల సమయంలో టికెట్ల ధరల పెరుగుతాయి
- ఛార్జీలపై దేశవ్యాప్తంగా పరిమితి విధించడం ఆచరణాత్మకం కాదు
- నియంత్రణ లేని మార్కెట్ కారణంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది
- ఈ రంగం అభివృద్ధి చెందడానికి నియంత్రణ సడలింపులు జరిగాయి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**9 మంది భక్తుల మృతి**

బస్సు ప్రమాద బాధితులకు పరిహారం ప్రకటించిన ప్రభుత్వం



**చితూరు**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది భక్తులు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. చింతూరు- మారేడుమల్లి ఘాట్‌రోడ్డు ప్రమాద స్థలిని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, హోం మంత్రి అనిత పరిశీలించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న - మిగతా 3లో




## వారికి కూడా అందుబాటులో ఓటీటీ కంటెంట్

- కేంద్రం మార్గదర్శకాలు
- వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి కూడా అందుబాటులోకి ఓటీటీ కంటెంట్
- ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసిన కేంద్రం
- ఈ నిబంధనలను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన

## మహిళా అంధ క్రికెటర్ల విజయం
# దేశానికే గర్వకారణం



- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో పవన్ సమావేశమై.. వారిని సత్కరించారు.
- ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందజేత
- ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులతో సత్కారం

**అమరావతి**

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈరోజు (శుక్రవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ - మిగతా 3లో



## మరోసారి అన్నాహజారే నిరాహార దీక్ష

- జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడి
- లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం
- ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో కీలకమన్న అన్నాహజారే

# మళ్లీ మొదటికొచ్చిన వివేకా కేసు

**కడప :** వైఎస్ వివేకా హత్య కేసు క్లైమాక్స్‌లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు..ఆల్ మోస్ట్ దర్యాప్తు కంప్లీట్..అయినా ఇంకా ఎక్కడో డౌట్ అన్నట్లుగా కొనసాగుతోన్న వివేకా హత్య కేసు వివాదం ఎంతకు కొలిక్కి రావడం లేదు. వివేకా కూతురు సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా ఆమె లేవనెత్తిన పలు అంశాలపై దర్యాప్తునకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వివేకా హత్య కేసులో నిందితుల ఫోన్ కన్వర్జేషన్ కీలక ఆధారంగా మారింది.ఇప్పటికే వివేకా హత్య కేసు తొలి దర్యాప్తు అధికారి సీఐ శంకరయ్యను ఏపీ సర్కార్ డిస్మిస్ చేసింది. వివేకా హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య.. సాక్ష్యాధారాలు చేరిపివేస్తున్నా చూస్తూ ఊరుకున్నారన్న ఆరోపణలను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ ఇలా ఉండగానే లేటెస్ట్‌గా సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి.వివేకా హత్య కేసులో ఇన్ డీటేయిల్డ్ దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసంపూర్తిగా ఉందని నిందితులు చెప్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సీబీఐ కోర్టును కోరారు సునీతారెడ్డి. వివేకా హత్య కేసులో మిగతా దర్యాప్తు కంటిన్యూ చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది.వివేకా హత్య కేసులో కొన్ని అంశాలపై రీఇన్వెస్టిగేషన్‌కు సీబీఐ కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేసును మళ్లీ విచారించాలని వివేకా కూతురు సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు..కొన్ని అంశాలపై మాత్రం ఇన్వెస్టిగేషన్‌కు అనుమతులు ఇచ్చింది. ౦2 సునీల్ యాదవ్ బ్రదర్ కిరణ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి ఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించింది.సీబీఐ కోర్టు ఉత్తర్వులు ప్రకారం వివేకా హత్య కేసులో మళ్లీ పాక్షిక దర్యాప్తు జరగనుంది. ఆ ఇద్దరి ఫోన్ కన్వర్జేషన్‌పై దర్యాప్తునకు సీబీఐ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ కేసులో సునీత వ్యక్తం చేసిన అన్ని సందేశాలపై



కోర్టు విచారణకు అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో పూర్తి చేయాలని కూడా కోర్టు చెప్పడం ఉత్కంఠ రేపుతోంది.అయితే సునీత వ్యక్తం చేస్తున్న డౌట్స్‌పై కోర్టు విచారణకు ఆదేశించకపోవడం..నిందితులకు కాస్త రిలీఫేనన్న చర్చ జరుగుతోంది. హత్య జరిగిన రోజు కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ నుంచి వైసీపీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు సునీత. ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ్ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్‌లో తాము జగన్‌తో సమావేశంలో ఉండగా, భారతి నుంచి జగన్‌కు పిలుపు వచ్చిందని, ఆ తర్వాత జగన్ తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారని గుర్తు చేశారు సునీత.అయితే భారతికి ఎలా సమాచారం వచ్చింది.? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ అంశాలపై దర్యాప్తు చేయాలని సునీత కోరారు. కేసు విచారణను సీబీఐ సగంలోనే వదిలేసిందని, నిందితులు పొంతన లేని వాంగ్మూలాలు ఇవ్వడంపైనా సీబీఐ దృష్టిపెట్టలేదని సునీత అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే కోర్టు మాత్రం సునీత లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం అర్జున్ రెడ్డి, కిరణ్ యాదవ్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపైనే దర్యాప్తునుకు ఆదేశించింది. హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి..వివేకా సర్ చనిపోయాడనే మెసేజ్ వెళ్లిందని సీబీఐ గుర్తించింది. కానీ, ఆ మెసేజ్‌పై దర్యాప్తు చేయలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఈ విషయంపైనే దర్యాప్తు కొనసాగనుంది.

# లిక్కర్ కేసు... జయచంద్రారెడ్డి అరెస్ట్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ భారీ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయన్ను బెంగళూరులో అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్నారు.ములకలచెరువు కేంద్రంగా సాగిన ఈ నకిలీ మద్యం దందా కేవలం ఒక చిన్న తరహా నేరం కాదు. ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా ఎక్సైజ్ శాఖ గుర్తించింది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ దందా వెనుక ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావుకు, జయచంద్రారెడ్డికి మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే ఈ సామ్రాజ్యం విస్తరించడానికి కారణమని దర్యాప్తులో తేలింది.పోలీసుల రిమాండ్ రిపోర్ట్, ప్రాథమిక విచారణ ప్రకారం జయచంద్రారెడ్డి పాత్ర ఈ కేసులో చాలా కీలకం. నకిలీ మద్యం తయారీకి అవసరమైన భారీ పెట్టుబడిని, మౌలిక వసతులను సమకూర్చడంలో



జయచంద్రారెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారుల కళ్లు గప్పి ఈ దందాను నిరాటంకంగా సాగించడంలో అద్దేపల్లి జనార్ధన్ రావుకు అండదండలు అందించారని పోలీసులు పేర్కొన్నారు. కేవలం పెట్టుబడికే పరిమితం కాకుండా, మద్యం తయారీ, రవాణా వ్యవహారాలన్నీ జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది.జయచంద్రారెడ్డి అరెస్ట్ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. తద్వారా అవినీతి, అక్రమాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన సంకేతాలిచ్చింది. వాస్తవానికి ఎన్నికల ముందే జయచంద్రా రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ తరపున తంబళ్లపల్లె నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోంది. సొంత పార్టీకి చెందిన వారైనప్పటికీ, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పడానికి ఈ అరెస్ట్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కేసులో ఇప్పటివరకు 31 మందిని అరెస్ట్ చేయగా, జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కి చేరింది. ఆయన్ను మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి లోతుగా విచారించనున్నారు.ములకలచెరువు ఘటన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఎక్సైజ్ వ్యవస్థలోని లోసుగులను, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయే మాఫియా తీరును బయటపెట్టింది. జయచంద్రారెడ్డి అరెస్ట్ ఈ కేసులో న్యాయం జరగడానికి, భవిష్యత్తులో ఇటువంటి ప్రాణాంతక దందాలు పుట్టకుండా అడ్డుకట్ట వేయడానికి ఒక కీలక ముందడుగు. ఇప్పుడు అందరి దృష్టి మదనపల్లెలో జరగబోయే విచారణపైనే ఉంది.

# నాలుగు ఎమ్మెల్సీలకు భారీగా డిమాండ్

**విజయవాడ :** ఏపీలో టిడిపి కూటమి పాలన నడుస్తోంది. కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. రాజకీయ పరస్పర ప్రయోజనాలు పొందుతున్నాయి టిడిపి, బిజెపి. మరోవైపు జనసేనకు సైతం ఆ రెండు పార్టీలు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ తరుణంలో మూడు పార్టీలకు నామినేటెడ్ పదవులతో పాటు ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. కానీ జనసేనకు రాజ్యసభ స్థానం ఇంతవరకు లభించలేదు. వచ్చే ఏడాది రాజ్యసభలో జనసేన ఖాతా తెరిచే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు కాగా.. ఒకరు టిడిపి ఎంపీ ఉన్నారు. ఈ నాలుగు ఎంపీ పదవులు ఖాళీ అవడంతో కూటమి పార్టీలు సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. టిడిపి నుంచి సానా సతీష్ పదవి పూర్తి కానుంది. అయితే సతీష్ మొన్ననే రాజ్యసభ సభ్యుడిగా ప్రమోట్ అయ్యారు. అది మోపిదేవి వెంకటరమణ రాజీనామాతో ఖాళీ అయిన స్థానం. దాదాపు ఏడాది కాలం మాత్రమే ఆ పదవికి గడువు ఉండగా సనా సతీష్ ని ఎంపిక చేశారు. ఇప్పుడు ఆయన కూడా పదవి విరమణ చేస్తారు. మొత్తం నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ కావడంతో కూటమి పార్టీల నుంచి విపరీతమైన పోటీ ఉంటుంది.మొత్తం నాలుగు పదవుల్లో రెండు టిడిపికి, ఒకటి బిజెపికి, మరొకటి జనసేనకు దక్కే అవకాశం ఉంది. టిడిపికి సంబంధించి కీలక నేత. ఆయనకు పదవి ఇచ్చి ఏడాది అవుతున్న క్రమంలో మరోసారి రెన్యువల్ ఖాయం. అయితే మిగిలిన ఒక రాజ్యసభ పదవికి విపరీతమైన పోటీ ఉంది. ప్రధానంగా గల్లా జయదేవ్ పేరు వినిపిస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో గెలిచారు గల్లా జయదేవ్. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. మొన్న ఎన్నికల్లో ఆయన పోటీ చేసి ఎంపీగా గెలిచి ఉంటే కేంద్రమంత్రి కావడం ఖాయం. ఆయన స్థానంలో పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలిచి కేంద్ర



మంత్రి అయ్యారు. క్రియాశీలక రాజకీయాలకు దూరమైన గల్లా జయదేవ్ టిడిపి తో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యసభకు ఎంపిక కావడం ద్వారా మరోసారి పార్లమెంట్లో అడుగు పెట్టాలని భావిస్తున్నారు.మరోవైపు పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తన సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని రాజ్యసభ పదవి కోరుతున్నారు. కొద్ది రోజుల కిందట ఆయన ఎమ్మెల్సీగా పదవి విరమణ చేశారు. ఆయన పేరు గవర్నర్ పోస్ట్ కు వినిపించింది. కానీ ఆ పదవి అశోక్ గజపతి రాజుకు వరించింది. చంద్రబాబుకు సమకాలీకుడు యనమల రామకృష్ణుడు. 1995 టీడీపీ సంక్షోభ సమయంలో స్పీకర్ గా ఉండేవారు. అప్పటినుంచి చంద్రబాబుకు నమ్మకమైన నేతగా ఉంటూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి యనమల రామకృష్ణుడుకు మంత్రి పదవి దక్కేది. 2014లో ఎమ్మెల్సీగా ఉన్న అయ్యన్నపాత్రుడుకు మంత్రిగా అవకాశం ఇచ్చారు చంద్రబాబు. కానీ ఈసారి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్సీగా ఉన్న యనమల పదవీ విరమణ చేసిన కొనసాగింపు దక్కలేదు. అయితే తనకు పెద్దల సభకు వెళ్లాలని ఉందని యనమల రామకృష్ణుడు పలుమార్లు వెల్లడించిన నేపథ్యంలో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ స్థానాలు ఆశిస్తున్న చాలామంది నేతలు ఇంకా ఉన్నారు. ప్రధానంగా పార్టీ కష్ట కాలంలో ఉన్న అధినేత చంద్రబాబు వెంట నడిచే నేతల్లో కంభంపాటి రామ్మోహన్ రావు ఒకరు. గతంలో ఆయనకు టిడిపి పలుమార్లు రాజ్యసభ పదవి ఇచ్చింది. ఈసారి కూడా ఆయన పదవిని కోరుకుంటున్నారు. మరోవైపు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ సైతం రాజ్యసభ రేసులో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా బాధ్యతను చూసేవారు విజయ్. అయితే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని అయ్యన్నపాత్రుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అయితే రాజ్యసభ పదవి ఆశిస్తున్నారు విజయ్. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావాలని కూడా చూస్తున్నారు. సో టీడీపీలో ఒక పదవి కోసం విపరీతమైన పోటీ కనిపిస్తుండడం విశేషం.

## విశాఖలో 'కాగ్నిజెంట్'

-మొదటిపేజీ తరువాయి

చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు, కలకత్తా, పూణేలో కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయి. ఇప్పుడు విశాఖకూ కాగ్నిజెంట్ అడుగుపెట్టింది. గతంలో హైదరాబాద్ లో రూపొందించిన ఎకోసిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కాగ్నిజెంట్ లో 85 శాతం మంది భారతీయులే. ఆ సంస్థ సీఈఓ కూడా భారతీయుడే కావటం విశేషం. భవిష్యత్తులో విశాఖ క్యాంపస్ లో 1 లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలని ఆకాంక్షిస్తున్నాను. 3 దశాబ్దాల క్రితం చేసిన విజన్ తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం ఇస్తున్నారు. 1995లో వచ్చిన ఇంటర్నెట్ రివల్యూషన్ తో పాటు ఐటీ ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకున్నాం. అందుకే ఐటీకి బ్యాక్ బోన్ గా భారతీయులు నిలిచే పరిస్థితి వచ్చింది. హ్యాపెనింగ్ సిటీ విశాఖకు రావాలని కాగ్నిజెంట్ ను ఆహ్వానించాం. భవిష్యత్తులో విశాఖ క్యాంపస్ లో 1 లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలని ఆకాంక్షిస్తున్నాను. త్వరలో 25 వేల మందితో పనిచేసే కేంద్రంగా కాగ్నిజెంట్ త్వరలోనే తయారు కావాలి. ఏఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటీ డెస్టినేషన్ గా నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా తయారవుతోంది. భోగాపురం విమానాశ్రయం, మెట్రో లాంటి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు వస్తాయి. ప్రపంచంలోనే మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా విశాఖ రూపుదిద్దుకుంటుంది. నౌకాదళ కేంద్రం నుంచి టూరిజం కేంద్రంగా, ఇప్పుడు టెక్ సిటీగా విశాఖ ఎదిగింది. కాగ్నిజెంట్ తోపాటు 8 సంస్థలకు ఇవాళ భూమి పూజ చేశాం. గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్ ను ఏర్పాటు చేయబోతోంది. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయి. ఈ ప్రాంతంలో నైపుణ్యం సాధించిన యువత ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 20 శాతం జీవన వ్యయం కూడా తక్కువ. ప్రపంచంలోనే బెస్ట్ అండ్ మోస్ట్ లివబుల్ సిటిగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరం కూడా విశాఖే. 2032కి 130 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారవుతుంది. ఎకరా భూమి 99 పైసలకే ఐటీ కంపెనీలకు ఇవ్వటం ఓ గేమ్ ఛేంజర్ గా తయారైంది. గుజరాత్ లో టాటా నానో కారు తయారీ కేంద్రానికి కూడా 99 పైసలకే ఎకరా చొప్పున భూమి ఇచ్చారు. ఇటీవలే భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూల ద్వారా రూ. 13.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అలాగే ఎస్ఐపీబీల ద్వారా మరో రూ .8.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చేశాం. నేషనల్ క్యాంటం మిషన్ ను అందిపుచ్చుకుని ఏపీలోని అమరావతిలో క్యాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు కాబోతోంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ ఐటీ కంపెనీల ప్రధాన కార్యాలయాలు కూడా విశాఖకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్లు ప్రపంచస్థాయి ఉత్పత్తులు తయారు చేస్తున్నాయి. పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ఎస్క్రో ఖాతాను పెడుతున్నాం. ఈ తరహాలో ఆలోచించే ప్రభుత్వాలు ఉండవు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ లకు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను కూడా రూపొందిస్తున్నాం . రియల్ టైమ్ గవర్నెన్సు, డేటా లేక్ ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకుంటున్నాం. రియల్ టైమ్ లోనే క్షేత్రస్థాయిలో ప్రజలకు సమాచారం అందించేలా చేస్తున్నాం. 15 శాతం వద్ధి రేటు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కషి చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా కాగ్నిజెంట్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కాగ్నిజెంట్ రావడం చారిత్రాత్మక మైలురాయి

-మొదటిపేజీ తరువాయి

విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు మారతాయి. 2025 లో దావోస్ కలిసి కాగ్నిజెంట్ ను విశాఖకు ఆహ్వానించాం. ఇప్పుడు మళ్లీ దావోస్ కు వెళ్లకముందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించింది. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసింది. ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చాం. ఆ మేరకే వారికి భూమి ఇచ్చాం. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం. ఆయనకు రియల్ టైమ్ లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారు. ఆయన కేబినెట్ లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. విశాఖపట్నం ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా ఈ ప్రాంత అభివద్ధిని మారుస్తుంది. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నాం. ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోంది. గతంలో హైదరాబాద్ లో ఊరు చివరగా జూబ్లిహిల్స్ చెక్ పోస్టు ఉండేది. ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉంది. మా ముఖ్యమంత్రి ఓ జీపీఎస్, నిరంతరం అందరినీ అభివద్ధి వెంట పరుగులు పెట్టిస్తారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పాం. ఇప్పుడు కాగ్నిజెంట్ కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తాం. కాగ్నిజెంట్ లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా మా ప్రభుత్వం కషి చేస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ భారత్ ను అభివద్ధిబాటలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని పేర్కొన్నారు.

## మహిళా అంధ క్రికెటర్ల విజయం దేశానికే గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిల్లా సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఇతర అధికారులు ఉన్నారు. భద్రాచలంలో ఆలయాన్ని దర్శించుకొని తిరిగి అన్నవరం వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఘాట్ రోడ్డు, పొగమంచు, డ్రైవర్ అకస్మాత్తుగా స్టీరింగ్‌పై నియంత్రణ కోల్పోవడం వంటి అంశాలు ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

## విశాఖలో రాందేవ్ వెల్నెస్ హబ్

**విశాఖపట్టణం :** యోగా గురువు బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రధాన ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. రాష్ట్రంలో దాదాపు ?118 కోట్ల పెట్టుబడితో ఒక గొప్ప వెల్నెస్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి పతంజలి గ్రూప్ ప్లాన్ చేస్తోంది. ఈ వెల్నెస్ హబ్ విశాఖపట్నం (విశాఖ) లోని యెండడా ప్రాంతంలో నిర్మించనుందని తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పర్యాటక వ్యూహం కింద ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఆరోగ్యం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త చొరవ కింద పతంజలి సంస్థ తమ వెల్నెస్ హబ్ రాష్ట్రంలో మొదటి ప్రైవేట్ ప్రాజెక్ట్ అవుతుంది.ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే ప్రజలకు ఆరోగ్యం, ఆధ్యాత్మికత రెండింటినీ కలిపి అందించడం. సహజ ప్రకృతి సౌందర్యం, బీచ్‌లకు ప్రసిద్ధి చెందిన విశాఖపట్నం వెల్నెస్ పర్యాటకానికి అనువైన ప్రదేశం అని పతంజలి భావించింది. ఈ హబ్ యోగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం వంటి సౌకర్యాలను అందిస్తుంది.

# అంగరంగా వైభవంగా జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి పుట్టినరోజు వేడుక






**నందలూరు డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :** నందలూరు మండల జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి పుట్టినరోజు వేడుకలను నందలూరు మండల జనసేన నాయకులు మల్లెల హరిష్,హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర, డాల కొట్టే హరి జనసైనికులు నందలూరు బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు.జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాటలో నడుస్తూ గతంలో ఎన్నారై గా వుండి కొన్ని వందల సేవ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా అన్నమయ్య వరద ప్రాజెక్టు సమయంలో బాధితులను అదుకోవడం కోసం తను చేసిన సేవలను ఇప్పుటికి అన్నమయ్య ప్రాజెక్టు వరద ప్రాంత ప్రజలు మరచిపోలేదు.జనసేన శ్రేణుల సమక్షంలో జరిగిన ఈ పుట్టినరోజు వేడుకను బాణసంచా పేల్చి జనసేన నాయకుడు కొట్టే శ్రీహరికి శాలువలతో సన్మనించి కేక్ కట్ చేపిచడం జరిగింది.ఈ పుట్టినరోజు వేడుకల్లో ఎన్డీఏ కూటమి నాయకులు సర్పంచ్ మోడపోతుల రాము,ఉప్పుశెట్టి సుధీర్,మస్తాన్ రాయల్,మన్నురు సింగల్ విండో డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్,గంగధర్,గౌస్ బీగ్,ఉప్పుశెట్టిరెడ్డేయ్య,మ హి,వంశీ,ర వి,హొటల్ శివ,రత్నం,అరిగెల సాయి,విష్ణు,గాంధీ ,ప్రతాప్ ,యెద్దల నరసింహ,సాయి రాజు,మండెం రాము,మల్లికార్జన రాజు,సతీష్,రమేష్,శ్రీకాం త్,భాస్కహరి, ప్రభు,హరి భారీ ఎత్తున జనసైనికులు స్థానికులు పాల్గొన్నారు.


# పామిడిలో ఘనంగా నిర్వహించిన శ్రీ అనఘాష్టమి వ్రతం.

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో శుక్రవారం మార్గశిర అష్టమి సందర్భంగా ప్రధాన శ్రీ అనఘాష్టమి వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.పూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్యానుగ్రహంతో, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి ఆదేశానుసారం నిర్వహించిన ఈ పవిత్ర వ్రతంలో వందలాది మంది భక్తులు పాల్గొని విశేషంగా పూజలు అర్పించారు.ఉదయం వ్రత విధివిధానా లతో ప్రారంభమైన కార్యక్రమంలో శ్రీ అనఘా లక్ష్మీ మాతకి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ భక్తిపూర్వకంగా సాగింది. మధ్యాహ్నం విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు ఎం.హెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ "శ్రీ అనఘా లక్ష్మీ మాత కృపతో భక్తులు అన్ని అడ్డంకుల నుంచి విముక్తి పొంది, కార్యసిద్ధి, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం పొందాలని మనసారా కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సేవాకర్తలు, అర్చక స్వాములు, సమితి సభ్యులు మరియు పాల్గొన్న భక్తులందరికీ శ్రీ శ్రీ గురు దత్త సేవా సమితి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సహ సభ్యులు సి. శ్రీరాములు, భార్గవ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టుల మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు 5 నెలలు పెంపు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

General Administration (I&PR) Department- Extension of Accreditation Cards issued for eligible Media representatives for a further period of five (05) months w.e.f 01.09.2025 to 31.01.2026 - Permission - Accord– Orders – Issued.

GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
G.O.RT.No. 2343 Dated: 12-12-2025
Read the following:
1. G.O.Ms.No.38, GA (I&PR) Department, Dated:30.03.2023.
2. G.O.Rt.No.216, GA (I&PR) Department, Dated:30.01.2025.
3. G.O.Rt.No.499, GA (I&PR) Department, Dated:11.03.2025.
4. G.O.Rt.No.1065, G.A.(I&PR) Department, Dated:30.05.2025.
5. G.O.Ms.No.84, GA(I&PR) Department, Dated:19.08.2025.
6. From the Director, I&PR Lr. No. 005222/MR/2024, dt.25.08.2025 & 27.11.2025.

<<<>>>

ORDER:
In the circumstances reported by the Director, Information & Public Relations, A.P., Vijayawada in the reference 6th read above, Government after careful examination of the matter, hereby accord permission to the Director, Information & Public Relations A.P., Vijayawada to extend the validity of existing accreditation cards issued for eligible Media representatives at State and District level for a further the period of five (05) month w.e.f. 01.09.2025 to 31.01.2026 to avoid inconvenience to the working Journalists.

2. The Director, Information & Public Relations, A.P., Vijayawada shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
S SURESH KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLITICAL) (FAC)

To
The Director, Information & Public Relations, A.P., Vijayawada.
All the District Collectors in the State.
All the Regional Joint Directors / Deputy Directors /Assistant Directors.
The MD., APSRTC, A.P., Vijayawada/Other Authorities concerned through the Director, I&PR, Vijayawada.
Copy to:
The OSD to Hon'ble Minister, Information & Public Relations, A.P.,
The PS to Prl. Secretary to the Government (Political).
SC/SF (3059124)
//FORWARDED :: BY ORDER//

జర్నలిస్టుల ప్రస్తుత అక్రెడిటేషన్ కార్డుల గడువును 5 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు 01.09.2025 నుండి 31.01.2026 వరకు గడువు పెంచింది. కొత్త అక్రెడిటేషన్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అక్రెడిటేషన్ లేకపోవడం వల్ల అధికారిక పనుల్లో అంతరాయం రాకుండా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ సమాచార %ు% ప్రజాసంబంధాల డైరెక్టర్, విజయవాడ నివేదించిన పరిస్థితులను పరిశీలించిన తరువాత, ప్రభుత్వము ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, అర్హత కలిగిన రాష్ట్ర మరియు జిల్లా స్థాయి మీడియా ప్రతినిధులకు జారీ చేసిన ప్రస్తుత అక్రెడిటేషన్ కార్డుల గడువును 01.09.2025 నుండి 31.01.2026 వరకు (మరిన్ని ఐదు నెలలు) పొడిగించేందుకు అనుమతి ఇస్తోంది. ఇది పనిచేసే జర్నలిస్టులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చేపట్టిన చర్య.

# గుమ్మనూరు ఈశ్వర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి లీడర్ సెల్ న్యాయవాదులు




**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి శుక్రవారం గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ దగ్గర అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, న్యాయవాది హేమాద్రి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదు లు గుమ్మనూరు ఈశ్వర్ ను కలిసి శాలువాలు, పూలమాల లు వేసి ఘనంగా సత్కారించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు,లక్ష్మి నారాయణ,రవీంద్ర కుమార్, ఎన్ ఎల్. ప్రసాద్, విద్య సాగర్, శివ రావు, కల్లూరి రాజశేఖర్, పారా లోకయ్య, ఎన్.శ్రీనివాస న్, మరియు జూనియర్ న్యాయవాదులు ఆంజనేయ లు,నింబగల్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్.జగన్ ను కలిసిన గుంతకల్లు పట్టణ వైసీపీ మైనార్టీ సీనియర్ నాయకులు, గుంతకల్లు నియోజకవర్గం పోలింగ్ బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు ఎస్.మౌలా



**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** విజయవాడ లోనే తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నందు వైయస్ జగన్ క్యాంప్ ఆఫీస్ నం దు వైయస్. జగన్మోహన్ రెడ్డి నీ కలిసిన గుంతకల్లు పట్టణ వైసీపీ మైనార్టీ సీనియర్ నాయకులు, గుంతకల్లు నియోజకవర్గం పోలింగ్ బూత్ కమిటీ విభాగం అధ్య క్షుడు ఎస్.మౌలా ఈ సందర్భంగా వైయ స్ జగన్మోహన్ రెడ్డి తో మౌలా మాట్లా డుతూ.. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో గుంతకల్లు మున్సిపాలిటీ చైర్మన్ సీటును ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని కోరారు. గుంతకల్లు లో 45% పైగా ముస్లిం ఓటర్లు ఉన్న ఇప్పటివరకు చైర్మన్ పదవి దక్కలేదని వివరించారు. అలాగే మీ హయాంలో సచివాలయాల ద్వారా, మరియు వాలంటరీ ద్వారా సేవలందేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకు నేటువంటి నాథుడు లేరని వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి తెలపడం జరిగింది.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా బిజెపి ముఖ్య నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు అనంతపురం పట్టణం గుత్తి రోడ్డు నందు నిర్వహించిన శనివారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తో కలసి పాల్గొన్న గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి మూడు సార్లు ప్రధాన మంత్రి గా పని చేసి మన దేశానికి ఎంతో గర్వించదగ్గ నాయకుడ య్యారని ఈ సందర్భంగా కొనియాడారు,వాజ్పేయి దేశం లోని ప్రతి గ్రామము బాగుండా లి అనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని,ఆయన నాయక త్వంలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అలాంటి నాయకుడిని ఈరోజు స్మరించు కోవడం మన పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు, అదేవిధంగా వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి బాటలో నడపడం కూడా జరిగిందని,ఈ సందర్భం గా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనస భ్యులు జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, అనంతపురం జిల్లా కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప మేయర్ ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కడప మేయర్ సురేష్ బాబును కక్ష్యపూరితంగా పదవీచిత్తుని చేయడంతో పాటు గతంలో 3 సమావేశాలకు హాజరు కాలేదనే సాకుతో ముద్దనూరు ఎంపిపిని అధికార కూటమి నాయకులు తొలగించగా, గురువారం ఎన్నికల కమిషన్ ఎన్నికలకు పిలుపునివ్వడం తో ఉప ఎన్నిక జరిగిందని, ఈ నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణ, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ షెల్కే ఆధ్వర్యంలో పోలీసుల గట్టి బందోబస్తు నేపథ్యంలో అధికార పార్టీ వారికి సరైన మెజారిటీ లేని కారణంగా, దౌర్జన్యం చేసే పరిస్థితి లేని కారణంగా వారు ఎన్నికలకు రాలేదని, దీంతో వైసీపీ అభ్యర్థులు రెండు చోట్ల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుపొందారని వివరించారు. ఇది ప్రజాస్వామ్య విజయం అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రతిపక్షంలో కూడా విజయాలు సాధించడంతో పాటు, ప్రజా ఉద్యమాలలో, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో జిల్లాలో ముందంజలో వుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అధికారులకు, వైసీపీ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, గరిశపాటి లక్ష్మిదేవి, నూకా నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, నాయకులు రాయపురెడ్డి, నాయకురాళ్లు గజ్జల కళావతి, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలగుంపులో నిర్వహించే జనరల్ బాడీ జయప్రదం చేయండి

– సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య



**వేలేరుపాడు:12 డిసెంబర్ వేలేరుపాడు: ప్రజా జ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** సిపిఐ మండల జనరల్ బాడీ సమావేశం ఈ నెల 16న ఇప్పలగుంపులో నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో శుక్రవారం మండల కార్యదర్శి వర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు సిపిఐ నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు, పోడు భూములకు పట్టాలు, రైతాంగం పడుతున్న ఇబ్బందులకు సంబంధించిన సమస్యను పరిష్కరించమని పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారే లేదన్నారు. సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాలతో తప్పవన్నారు. ఇదే క్రమంలో ఇప్పలగుంపులో నిర్వహించే జనరల్ బాడీ భవిష్యత్తు కార్యచరణతో ముందుకు సాగుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్యతో పాటు రాష్ట్ర, జాతీయ నాయకులు ఆ సమావేశంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్, ఏపీజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వేలేరుపాడు జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శులు బాడిశ రాము, రమణరాజు, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయతీ సర్పంచ్ టి.డి.పిఅభ్యర్థిగా భీమవరపు గంగులు.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 12. ప్రజా జ్యోతి న్యూస్.:** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. కొత్తూరు గ్రామపంచాయతీ టి.డి.పి సర్పంచ్ అభ్యర్థిగా భీమవరపు గంగులను శుక్రవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తల సమావేశంలో అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శివేరిదోన్నుదొరగంగుల పేరును ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నిర్ణయాలు ప్రకారం కొన్ని ప్రకటనలు ఉంటాయని తూచా తప్పకుండా పార్టీ నిర్ణయాలనుస్వాగతిస్తూ ప్రతి కార్యకర్త.నాయకుడు పార్టీ యొక్క ఆదేశాలను పాటిస్తూ ముందుకెళ్లవలసిన సమయం ఆసన్నమైనది ఈ విషయం గమనించాలని సమావేశంలోసూచించారు.

# ప్రొద్దుటూరు వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వై.వి.యూ ఇంటర్ కాలేజీయేట్ పోటీలు




**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** యోగి వేమన యూనివర్సిటీ వార్షిక కాలేజీయేట్ ఫేజ్ 2 లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, ఖో ఖో మరియు చెస్ పోటీలను విద్యార్థినీ విద్యార్థులకు డిసెంబర్ 18,19 వ తేదీన ప్రొద్దుటూరు లోని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు 18 వ తేదీ ఉదయం 8 గంటలకు వై. యస్. ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యందు తమ పేర్లను నమోదు చేసుకోవలెను. నమోదు సమయంలో విద్యార్థులు తమ కాలేజీకి సంబందించిన స్టడీ సర్టిఫికేట్ మరియు యస్. యస్. సి. మార్క్స్ మెమోను వారి కళాశాల ప్రిన్సిపల్ తో అటెస్టెడ్ చేయించుకొని నమోదు సమయంలో అక్కడ అధికారులకు అందచేయవలయును. పై పోటీలలో గెలుపొందిన కళాశాలల జట్లకు యోగి వేమన యూనివర్సిటీ వారు మొదటి బహుమతిగా 5 వేలతో పాటు ప్రశంశాపత్రం అలాగే మెమెంటో ఇవ్వబడును. అలాగే ద్వితీయ స్థానం బహుమతి గా 3 వేలతో పాటు ప్రశంశాపత్రం అలాగే మేమెంటో ఇవ్వబడును. అలాగే పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు భోజన మరియు వసతి ఏర్పాటు చేయడం జరిగినది అని వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి జయచంద్ర రెడ్డి తెలిపారు.

# మైదుకూరు ఇందిరమ్మ కాలనీ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

నేరాల నివారణకు ప్రజలు సహకరించాలి.



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మైదుకూరు డిఎస్పి జి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణ సిఐ కె. రమణా రెడ్డి, ఎస్ఐ చిరంజీవి, బి.మఠం ఎస్ ఐ శివ ప్రసాద్ మరియు సిబ్బంది, హెూంగార్డ్స్ తో కలిసి మైదుకూరు పట్టణం పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్, గంజాయి నేరస్తుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 8 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ఇందిరమ్మ కాలనీ ప్రజలతో మైదుకూరు పట్టణ సిఐ కె.రమణా రెడ్డి మాట్లాడుతూ...నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన చల్లా రాజగోపాల్ యాదవ్



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు ప్రొద్దుటూరు టీడీపీ పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్.

# చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

## వైయస్ మనోహర్ రెడ్డి

**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్నేహశీలి, కార్యదక్షుడు, ప్రజానాయకుడిగా, సేవాతత్పరుడిగా, ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరాటపటిమగల విలక్షణనేతగా, అందరి ఆదరాభిమానాలు చూరగొన్న జననేతగా జగనన్న అడుగుజాడల్లో నడుస్తున్న నిస్వార్థ ప్రజాసేవకుడు చవ్వా దుష్యంత్ రెడ్డిని ప్రజలందరూ పెద్ద మనసుతో ఆశీర్వది ంచాలని, ఆయన ప్రజాసమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందు%శీ%టారని, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వైయస్ఆర్సీపీ సీనియర్ నేత వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు. వైయస్సార్సీపి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బైపాస్ రోడ్డులోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తల సమక్షంలో మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ తదితరులు దుష్యంత్ జన్మదిన కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, దివ్యాంగులకు అందించారు. అనంతరం లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకుడు అంబకపల్లె క్రిష్టిపాటి గంగిరెడ్డి సమకూర్చిన



నిత్యవసర సరుకులు 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, అవయవాలులేని వికలాంగులకు చేయూతనిచ్చిన క్రిష్టిపాటి గంగిరెడ్డిని వైయస్ మనోహర్ రెడ్డి ఇతర నాయకులు అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పున ప్రారంభించిన కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** డీఐజీ కోయ ప్రవీణ్ శుక్ర వారం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ రీఓపెనింగ్ ను కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల పర్య వేక్షణ ఎలా జరుగుతుందన్న విషయాన్ని డిఎస్పి పూతి భావన, ఎస్పీ విశ్వనాథ్ కు డిఐజీ వివరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ కు అనుసంధానంగా ఉన్న బ్లూ కోర్టు సిబ్బందికి 8 ద్విచక్ర వాహనాలను , డ్రస్సు, హెల్మెట్లను డీఐజీ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నేర నివారణ లో సిసి కెమెరాల పాత్ర కీలకమని, దాతల సహకారంతో రాయలసీమలో ప్రముఖ వ్యాపార కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణంలో 123 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ఓపెనింగ్ చేయడం సంతోషించదగ్గ విషయమని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వీటిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన డిఎస్పి, టూ టౌన్ సీఐ సదాశివయ్య లను అభినందించారు. నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ రావు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడపలో వ్యక్తి దారుణ హత్య



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరం రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ వద్ద దారుణ హత్యకు గురైన నవీన్ కుమార్. బండరాయితో కొట్టి చంపిన గుర్తు తెలియని వ్యక్తులు.వివరాలు తెలియ రావలసి ఉంది.సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న రిమ్స్ పోలీసులు.

# సాఫీగా మండల సర్వ సభ్య సమావేశం




**దువ్వూరు, డిసెంబరు 12 ( ప్రజా జ్యోతి )**ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండలంలో గతంలో పనిచేసిన,చేయవలసిన పనులు అభివృద్ధి పై పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి,మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మరియు మండల స్థాయి అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం






**చాగలమర్రి డిసెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజల సమస్యలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా చాగలమర్రి ఎంపీడీఓ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రత్యక్షంగా వెల్లడించిన సమ స్యలు , వినతులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వ్యక్తిగ తంగా స్వీకరించి ఒక్కొక్కటిగా సమగ్రంగా పరిశీలించడం జరిగింది.ప్రతి సమస్యను పూర్తిగా విని వెంటనే స్పందిస్తూ , సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యే అఖిలప్రియ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని , ప్రజలకు ఇబ్బందులు లేకుండా , ప్రతి సేవను సమయానికి అందించడం మా బాధ్యత అని , ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాం అని ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో 200 వందలకి పైగా అర్జీ లు రావడం జరిగిందని ప్రతి ఒక సమస్య వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం జరిగేలాగా చూడాలని భూమా అఖిలప్రియ తెలిపారు.చాగలమర్రి మండలానికి సంబ ంధించి 4 కోట్ల 42 లక్షల రూపాయలు విలేజ్ హెల్త్ క్లీనింగ్ బిల్డింగ్ లకు కాను 12 గ్రామాలకు ఒక్కో బిల్డింగ్ కు 42 లక్షలు శాంక్షన్ చేయడం జరిగిందని, చాగలమరి మండలానికి సంబంధించి మొదటి విడత ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద 2 కోట్ల 57 లక్షలు రోడ్లకు ఇవ్వడం జరిగింది రోడవ విడత 2 కోట్ల 60 ఇవ్వడం జరిగిందని ఆళ్లగడ్డ ప్రజల అభివృద్ధి ముఖ్య ధ్యేయం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.ఆళ్లగడ్డలో వైసీపీ నాయకులు ఏదో ప్రెస్ మీట్ పెట్టి రామ్మోహన్ నాయుడు గురించి నా గురించి మాట్లాడడం జరిగిందని మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నామంటూ ఏదో పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు, ఏదైనా మాట్లాడితే ఆధారాలు చూపించే మాట్లాడండి, ఇంకోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని వైసీపీ నాయకులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మేము సైతం జేఏసీ పోరాటంలోకి కదిలివచ్చిన దివ్యాంగులు.

# గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపే వరకూ పోరాటం

### -6వ రోజుకు జేఏసీ దీక్షలు. దీక్షల్లో కూర్చున్న పట్టణ దివ్యాంగులు, సీపీఐఎంల్ న్యూ డెమోక్రసి నాయకులు.

**గూడూరు డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):**మేము సైతం పోరాటంలో భాగస్వాములవుతామని గూడూరు పట్టణ దివ్యాంగులు తరలివచ్చారు. శుక్రవారం దీక్షల్లో కూర్చుని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. గూడూరును జిల్లా చేసుకునేంత వరకూ తమ వంతు సహకారం అందిస్తామని నినదించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో గూడూరును జిల్లా చేయాలని కోరుతూ చేపట్టిన దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. 6వ రోజు దీక్షలలో పట్టణ దివ్యాంగుల సమాఖ్య, రెడ్ సంస్థ ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగులు, సీపీఐ ఎంఎల్ నాయకులు దీక్షల్లో కూర్చున్నారు. రిలే దీక్షల్లో కూర్చున్న వారికి జేఏసీ కన్వీనర్, కో కన్వీనర్లు దశరధ రామిరెడ్డి, సీహెచ్. ప్రభాకర్ నల్ల కండువాలు వేశారు. ఈ సందర్భంగాగూడూరును జిల్లా చేసేంత వరకూ జేఏసీ పోరాటం ఆగదని ఉమ్మడి ఐక్య కార్యాచరణ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరధ రామిరెడ్డి అన్నారు. దీక్షల్లో కూర్చున్న దివ్యాంగులు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డీపీ. పోలయ్య మాట్లాడుతూ జేఏసీ ఉద్యమానికి తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. అన్ని వనరులున్న గూడూరును జిల్లా చేసేంత వరకూ సమిష్టిగా పోరాడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గూడూరును జిల్లా చేసి ప్రజలకిచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రెడ్ సంస్థ అధ్యక్షులు జానా సుధీర్ మాట్లాడుతూ తిరుపతిలో గూడూరును విలీ నం చేయడం వలన అంద రికంటే అధికంగా ఇబ్బందులు పడుతున్నది దివ్యాంగులేనన్నారు. తిరుపతికి వెళ్లి రావాలంటే ఒకరోజు సమయం పడుతుందన్నారు. అధికారులు లేనిపక్షంలో మరోసారి వెళ్లాల్సిన దుస్థితి ఉంటుందన్నారు. అదే గూడూరును జిల్లా చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు ముఖ్యమంత్రి స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ జమాలుల్లా మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు నియోజకవర్గ పునరవ్యవస్తీకరణలో భాగంగా అడ్డగోలుగా, ఆశాస్త్రీయంగా, అన్యాయంగా విభజించి ఒదన్నారు. దీంతో అప్పట్లోనే సీపీఐ, టీడీపీతో పాటు అనేక ప్రజా సంఘాలు వ్యతిరేకించినా ఆ ప్రభుత్వం స్పందిం చలేదన్నారు. టీడీపీ నేతలు చంద్రబాబు, లోకేష్ ఎన్నికల ప్రచారం, యువగళం పాదయాత్రలో గూడూరురు నెల్లూరులో విలీనం చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు యూ టర్న్ తీసుకున్నారని ప్రశ్నించారు. గూడూరు నియోజకవర్గ ఓటర్లు 2.60 లక్షల్లో 1.5 లక్షల మంది నిరుపేదలే ఉన్నారన్నారు. రోజుకు రెండు వేల నుండి మూడు వేలమంది ప్రజలు వివిధ సమస్యలపై జిల్లాకేంద్రానికి వెళుతుంటారన్నారు. ఎక్కువగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు తిరుపతికి రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నారన్నారు. అన్ని వసతులు, వనరులు ఉన్న గూడూరును జిల్లా కేంద్రం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, మంత్రి వర్గ ఉపసంఘం ఈ విషయమై పునరాలోచించాలని కోరారు. మంచి మనసుతో నియోజకవర్గ ప్రజల అకాంక్ష, అభీష్టం, ఆత్మగౌరవానికి అనుగుణంగా గూడూరును జిల్లా చేయాలని కోరారు. అనంతరం గూడూరును జిల్లా చేయాలి, జేఏసీ జిం దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు కే. చెంగల్ రావు, ఆంధ్ర పదేశ్ ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా కార్య దర్శి ఎం. అనిల్, కళాశాలల కన్వీనర్ శంకర్ రెడ్డి, సీపీఐ నియో జకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్య దర్శి నాసిన భాస్కర్ గౌడ్, లేబాకు సుబ్బయ్య, గోను జయరామయ్య ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామి రెడ్డి, ఏస్కెఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, మీడియా ప్రతినిధులు సుబహాన్, మెదురు శ్రీనివాసచారి, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు మునవ్వర్, జేఏసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# నెల్లూరు నగరం లోని జిల్లా వైసిపి పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు

**డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**గత మూడు రోజులుగా నెల్లూరు లో కార్పొరేటర్లుకు సంబంధించి అనేక విషయాలు జరుగుతున్నాయి. వైసీపీ పార్టీకి మేయర్ కు సంబంధం లేదు,ఇప్పుడు టీడీపీ లో ఉన్న కార్పొరేటర్లు ఇండిపెండెంట్ లు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ కి వచ్చిన సీట్లు జీరో 54 మందికి 54 మంది వైసీపీ పార్టీ తరపున గెలిచారు. అధికార దుర్వినియోగం తో కేసులు పెడుతున్నారు. నిన్న కొందరు కార్పొరేటర్లు తప్పు తెలుసుకుని వైసిపి లో చేరారు.,మంత్రి నారాయణ దగ్గర ఉన్న డబ్బు జిల్లా లో ఎవరి దగ్గరా లేదు. నమ్మకం లేక భయం తోనే క్యాంపు రాజకీయాలు నిర్వహిస్తున్నారు. టూ టవున్ %జ×% తాడేపల్లి దగ్గరకు వచ్చి కార్పొరేటర్లు ను అరెస్ట్ చేశారు. గంజాయి బ్యాచ్ క్రిమినల్స్ ను వదిలేసి కార్పొరేటర్లు పై కేసులు. కార్పొరేటర్లు ను పోలీసుల అరెస్ట్ చేశారా లేక అరెస్ట్ పేరుతో బలవంతంగా పట్టుకొని టిడిపి వారికి డెలివరీ చేస్తున్నారా,రాత్రి మూడు గంటలకు 2వ పట్టణ %జ×, తీఱటఱజూఱ% నేతలు వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి,వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి కలిసి ఇబ్బంది పెడుతున్నారు అని నాకు కార్పొరేటర్ కాల్ చేశాడు. మీరు భయపడి క్యాంపు లు పెట్టినప్పుడే నైతికంగా విజయం సాధించింది. పోలీసులు గంజాయి,దొంగలను పట్టుకోకుండా తమ పని వదిలేసి మా పై కేసులు కట్టడానికి రౌడీ షీట్ లు ఓపెన్ చేయడానికి పని చేస్తున్నారు. మంత్రి నారాయణ తన స్థానానికి మచ్చ వచ్చేలా చేస్తున్నారు. లకు ఎప్పుడో ఒక సారి అవకాశం వస్తుం ది,జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లా లో %ూ% లకు మేయర్ అవకాశం ఇచ్చారు.నెల్లూరు లో గంజాయి సీజన్ నడుస్తుంది,అందరిని గంజాయి కేసులు పెడతాం అని బెదిరిస్తున్నారు. టీడీపీ లో ఇమడ లేక కార్పొరేటర్లు తిరిగి వైసిపి లోకి వస్తున్నారు. పొరపాట్లు మేము చేసి వుండొచ్చు కాబట్టి ప్రజలు మాకు అధికారం దూరం చేశారు పొరపాట్ల సరిదిద్దుకుని మళ్ళీ అధికారంలో వస్తాం.




### ప్రజా వేదిక కార్యక్రమంలో సమస్యలపైఆర్జీలు స్వీకరించిన అరకు ఇంచార్జ్ దోన్నుదొర. పరిష్కారానికి కృషి చేస్తా

పార్టీ కార్యకర్తలకు.నాయకులకు. ప్రజలకు భరోసా




**. అనంతగిరి మండలం. డిసెంబర్ 12. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :**ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం రోజు నియోజకవర్గ కేంద్రమైనఅరకు వ్యాలీలో జరగవలసినప్రజా వేదిక కార్యక్రమం స్వల్ప మార్పుతో మండల కేంద్రమైన అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడంపై నాయకులు. కార్యకర్తలు. ప్రజలుదొర నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దొరఅధ్యక్షతన ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి 24.గ్రామపంచాయతీ ల పరిగిరిజన గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొని గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్యలపై రాతపూర్వకంగా ఇన్చార్జికిఅర్జీలుఅందజేశారు. ముఖ్యంగా రహదారులు. మంచి నీరు. విద్యుత్ విద్య.వైద్యం. భూములరీసర్వే తదితర సమస్యలతో కూడిన పత్రాలను అందజేశారు. ఆర్జీలను స్వీకరించిన దొర క్షుణ్ణంగా పరిశీలించి ఆర్జీల నివేదిక ప్రభుత్వానికి అందజేయడంజరుగుతుందని మొత్తం100.ఆర్జీలు.వివిధ సమస్యలపై అందాయనిఆర్జీలు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుసుబ్బారావు.మండలపార్టీ ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు. మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు.బోర్ర గ్రామపంచాయతీసర్పంచ్ జె.అప్పారావు.పార్టీ నాయకుడు గంగులు. మండల కమిటీ సభ్యుడు రంజిత్. భీంపోలు సూపర్ సర్పంచ్ ఈశ్వర్రావు. అరకునియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలుముత్యాలమ్మ.యూత్ అధ్యక్షుడు శ్యామ్.పంచాయతీ కమిటీల అధ్యక్షులు మట్టం శ్యామ్. సూర్యనారాయణ, సన్నీ బాబు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. మండలఆర్గనైజ్ సెక్రెటరీ రవీంద్ర. పార్టీ కార్యకర్త రాజ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసనగర్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కోట్ల



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** పట్టణంలోని 32వ వార్డు నివాసితులు తమ సమస్యలను వివరించే వినతిపత్రాన్ని గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి సమర్పించారు.వినతిపత్రంలోని అంశాలను శ్రద్ధగా పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల, ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ లోపాలు, డ్రైనేజీ సమస్యలు అత్యంత కీలకమైనవని భావించి వెంటనే స్పందించారు. అనంతరం అధికారులను వెంట తీసుకుని 32వ వార్డు శ్రీనివాసనగర్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవడం ప్రభుత్వ సేవలో మన ముఖ్య బాధ్యత. 32వ వార్డు ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పిస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం తో ప్రజలకు అవస్థలు



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :**బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో పందులు ఎక్కడపడితే అక్కడ చనిపోవడంతో దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు పట్టనట్టుగా ప్రభుత్వ కార్యాలయానికి పరిమితమవుతున్నారు.గత వారం నుండి సోషల్ మాధ్యమాలలో ప్రజల అవస్థలు తెలుపుకుంటున్నా అధికారులకు చలనం రానటువంటి పరిస్థితి ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయడంలో ఉన్న దృష్టి ప్రజల సమస్యలు తీర్చడంలో కనిపించడం లేదు... దొరికిన కాడికి దోచుకుంటున్నారే తప్ప ప్రజల ఇబ్బందులు పట్టడం లేదు అంటూ అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. మండల అభివృద్ధి కార్యాలయం కూతవేటు దూరములో ఉన్నప్పటికీ మండల అభివృద్ధి అధికారి కూడా పట్టించుకోకపోవడం బాధాకరం! మండలంలో పంచాయతీ అధికారుల తీరు చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్టుగానే ఉంటుంది అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# లేడీ డాన్' నిడిగుంట అరుణపై పీడీ యాక్ట్ నమోదు

### నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారం లో ఉన్న అరుణ ను కడప సెంట్రల్ జైలుకు తరలింపు

### ఎస్పీ ప్రతిపాదనలకు జిల్లా కలెక్టర్ ఆమోదం

### S.జయప్రకాశ్, షేక్ షాహుల్ హమీద్ అనే మరో ఇద్దరి పైనా పోలీసులు పీడీ యాక్ట్

### నెల్లూరు నుంచి ముగ్గురిని కడప జైలుకు తరలింపు



**డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టించిన 'లేడీ డాన్' అరుణపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఆమె నేర చరిత్ర దృష్ట్యా ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్‌ను ప్రయోగించారు. అరుణతో పాటు మరో ఇద్దరు రౌడీషీటర్లపై కూడా ఇదే చట్టం కింద కేసులు నమోదు చేసి, ముగ్గురినీ నెల్లూరు నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు.కోవూరు మండలం పెద్ద పడుగుపాడు గ్రామానికి చెందిన అరుణ అనేక నేరాలకు పాల్పడినట్లు పోలీసు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆమెపై కోవూరు, నవాబుపేట, వేదాయపాలెం పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ విజయవాడలో మోసాలకు పాల్పడిన కేసు కూడా ఆమెపై ఉంది. రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో పలు కథనాలు ప్రచురితం కావడంతో అరుణ నేర సామ్రాజ్యం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కోవూరు పోలీసులు ఆమెపై రౌడీషీట్ కూడా తెరిచారు.అరుణ నేర కార్యకలాపాలను అరికట్టేందుకు, ఆమెపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల.. కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ప్రతిపాదనలు పంపారు. కలెక్టర్ నుంచి ఆమోదం లభించడంతో కోవూరు పోలీసులు అరుణపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్న ఆమెను కడప సెంట్రల్ జైలుకు తరలించారు...అరుణతో పాటు నెల్లూరు నగరానికి చెందిన మరో ఇద్దరు రౌడీషీటర్లు ఎస్. జయప్రకాశ్, షేక్ షాహుల్ హమీద్‌లపైనా పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. వారిని కూడా నెల్లూరు నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

# 31 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 12. :** ఆచంట నియోజకవర్గంలో పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 31 మంది బాధితులకు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 27,01,899/- విలువ గల చెక్కులను కొమ్ముచిక్కాల ఆఫీసు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచంట, పెనుమంట్ర పెనుగొండ పోడూరు మండలాల టిడిపి,జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి వారి గ్రామోత్సవం



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరులో అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి పట్టణ పురవీధులలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాలు, దేవతా మూర్తుల వేషధారణలతో ఈ కార్యక్రమం సాగింది. మహిళలు దీపాలు మోస్తూ గ్రామోత్సవం వెంట నడిచారు. కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు డిఎస్పి పూతి భావమ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా - వైద్య స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా ప్రధమ స్థానంలో నిలవాలి

**.. డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా విద్యా - వైద్య రంగంలో ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా ఫలితాలు ఉండాలి- జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల అమలు పైన ప్రత్యేక దృష్టి పెట్టాలిఆయుష్మాన్ భారత్ - డా. ఎన్టీఆర్ వైద్య సేవతో ఆరోగ్య ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా గా పేరు రావాలిఎస్పీఎస్ నెల్లూరు జిల్లా మానవ వనరుల అభివృద్ధితో స్వర్ణాంధ్రకు సోపానం తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాలతో డ్రాప్ అవుట్స్ కనిష్ట స్థాయికి తేవడం జరిగింది. పీఎం శ్రీ - మన బడి మన భవిష్యత్ తో పాఠశాలలో నాణ్యమైన మౌలిక సదుపాయాలు పీటీఎం ద్వారా విద్యార్థులు, తల్లితండ్రులు మరియు అధ్యాపకుల సమావేశంతో పాఠశాలలో నాణ్యమైన విద్య, భోజనం మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అద్భుతమైన సలహాలు - జిల్లా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సురక్షిత తాగునీరు అందించే విధంగా జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళికలు- ఇరవై సూత్రాల కార్యక్రమల అమలు ( స్వర్ణాంధ్ర - వికాసిత్ భారత్) ఛైర్మన్ లంకా దినకర్పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థంచేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని.. ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలుకావాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు ఇరవై సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. ఎస్పీఎస్ నెల్లూరు జిల్లా కలెక్టరేట్ నందు ఇరవై సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్.. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గారితో కలిసి వైద్య ఆరోగ్యం మరియు విద్యాకు సంబందించిన పథకాలు , అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్‌లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, గారు పాల్గొన్నారు. పీఎం మాతృవందన యోజన, జననీ సురక్షా యోజన (జేఎస్‌వై), జననీ శిశు సంరక్ష కార్యక్రమం, రాష్ట్రీయ కిషోర్ స్వస్త కార్యక్రమం (ఆర్కెఎస్కె), రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ( ఆర్బీఎస్కె), ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఎన్టీఆర్ వైద్య సేవ, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ భోజన పథకం, పీఎం శ్రీ తదితర పథకాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాలకు సంబంధించిన అంశాలపై సమీక్షించి, పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేశారు. బహుళ ప్రయోజనాల పీఎం సూర్యఘర్ పథకం అమల్లోనూ మరింత చొరవ చూపాలన్నారు. సమీక్షా సమావేశం అనంతరం లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ

**వైద్య రంగం:**జిల్లాలో 19 నుండి 45 సంవత్సరాల వయస్సు వారికి మరియు ముఖ్యంగా 5 నుండి 19 సంవత్సరాల వారికి మరియు గర్భిణీ స్త్రీలకూ అవసరమైన వైద్యం అందించి మందులు అందిస్తూ " అనీమియా ముక్త్ భారత్ కోసం అధికారులు కృషి చేస్తున్నారు.
ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ క్రింద ప్రతి 15 రోజులకు ఒకసారి ముందస్తు కాన్పులను తగ్గించడానికి స్కాన్లు మరియు రక్త పరీక్షలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి నెల 9 మరియు 10 వ తేదీ అన్ని ప్రభుత్వం ఆస్పత్రులలో గైనకాలజిస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు మరియు సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.
జిల్లాలో100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని.. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 3153 మంది ( 2024 - 25 లో మంది ) శిశువులు ఆసుపత్రులలో జన్మించగా, గర్భిణి స్త్రీలకు పోషక ఆహారం కోసం జననీ సురక్షా యోజన ( %జీ్% ) ద్వారా 700 రూపాయిలు మరియు సుఖీభవ ద్వారా 300 రూపాయిలు కలిపి మొత్తం 1000 రూపాయిలు చెప్పున 31.53 లక్షల రూపాయిలను ( 2024 - 25 లో లక్షల రూపాయలు ) ఈ సంవత్సరంలో ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు లబ్దిదారులకు అందించడం జరిగింది. అదేవిధంగా జననీ శిశు సంరక్ష కార్యక్రమం ( %జీూఖ% ) ద్వారా ఉచిత పౌష్టికాహారం, మందులు, వైద్య పరీక్షలు వంటి సేవలు కోసం ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 31.78 లక్షల రూపాయిలను ( 2024 - 25 లో లక్షల రూపాయలు) వినియోగించినట్లు అధికారులు తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోందని.. ఈ క్రమంలో మాతా శిశు మరణాల రేటును తగ్గించడంపై అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన క్రింద మొదటి కాన్పు సమయంలో 5 వేల రూపాయిలు రెండు వాయిదాలలో మరియు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో కాన్పు అయితే మరో వెయ్య రూపాయిలు కలిపి మొత్తం 6 వేలు, రెండవ కాన్పులో ఆడ శిశువుకు జన్మనిస్తే 6 వేలు ప్రోత్సాహకంగా నగదు అందించడం జరుగుతుంది. 2024 - 25 సంవత్సరంలో మొదటి కాన్పు మరియు రెండవ కాన్పు ఆడ శిశువు కలిపి మొత్తం మంది లబ్దిదారులకు కోట్ల రూపాయిలు నగదు బదిలీ చేయడం జరిగింది. 2025 - 26 సంవ త్సరం నుండి ఈ కార్యక్రమ అమలు భాద్యతను ఐ సి డీ ఎస్ వారికి బదిలీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.స్కూల్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమం క్రింద జిల్లాలో పాఠశాలలో వేల కంటి పరీక్షలను లక్ష్యం అయితే వేల మందికి పరీక్షలు చేయగా, మందికి ( గత సంవత్సరం మంది) కళ్ళ జోడులు అవసరం అవ్వగా అందరికి అందించడం జరిగింది. మరో మందికి ఈ సంవత్సరం ఇప్పటివరకు (గత సంవత్సరం మంది ) కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది.సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు :** ముందస్తు రోగ నిరోధ లక్ష్యంగా ప్రాధమిక ఆరోగ్యం కోసం జిల్లాలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా, భవనాలు మంజూరు అయ్యాయి,






రాష్ట్రీయ కిషోర్ స్వస్థ కార్యక్రమం (ఆర్కెఎస్కె) :10 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పురుషులు మరియు మహిళలను నగర, గ్రామ ప్రాంతాల్లో, అలాగే పాఠశాలలో చదువుతున్నవారైనా, చదువును మానేసినవారైనా సమగ్రంగా కవర్ చేస్తుంది. ఈ కార్యక్రమం నిరోధాత్మక, ప్రోత్సాహక మరియు చికిత్సాత్మక సేవలను అందించడంతో పాటు, కౌన్సెలింగ్ మరియు ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించడం జరుగుతుంది..

**రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ( ఆర్బీఎస్కె) :** జననం నుంచి 18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ బస్తీలు, అలాగే ప్రభుత్వ/సహాయ పాఠశాలల్లో చదివే పిల్లలు.

**స్క్రీనింగ్ విధానం:**పుట్టిన శిశువులు: ప్రభుత్వ ఆరోగ్య సదుపాయాల్లో మరియు ఇంటి వద్ద స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది.
6 సంవత్సరాల లోపు పిల్లలు: స్క్రీనింగ్‌ను నియమితంగా అంగన్‌వాడి కేంద్రాల్లో చేస్తారు.
6 నుండి 18 సంవత్సరాల పిల్లలు: మొబైల్ బ్లాక్ హెల్త్ టీమ్‌లు పాఠశాలల్లోనే స్క్రీనింగ్ నిర్వహిస్తాయి.
డిసిహెచ్ఎస్ క్రింద జిల్లాలో ఒక డిస్ట్రిక్ట్ ఆసుపత్రి, రెండు ఏరియా ఆసుపత్రులు మరియు పది కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి.
జిల్లాలో ఆత్మకూరు, కందుకూరు, పొదలకూరు మరియు వింజమూరు లలో డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి. 2024 - 25 సంవత్సరానికి 2442 మందికి 25996 సెషన్ల డయాలిసిస్ జరగగా, 2025 - 26 సంవత్సరానికి నవంబర్ నెల వరకు 6326 మందికి 21625 సెషన్ల డయాలిసిస్ జరిగాయి.జిల్లాలో " సదరెం " ద్వారా వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకున్న వారు 2024-25 లో 6282 మంది ( 2025 - 26 లో 12187 ) అయితే, పరీక్షించినవారు 3699 మందికి ( 2025 - 26 లో 11671 ) గాను 2367 ( 2025 - 26 లో 8813 ) మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారు. జిల్లాలో " స్టేమి " క్రింద గుండె సంబందించిన జబ్బు నివారణ కోసం 2023 - 25 మధ్య 95 ఇంజెక్షన్లు ఇవ్వగా, ఈ సంవత్సరం అక్టోబర్ వరకు 38 ఇవ్వడం జరిగింది.ప్రత్యేక శిశు జననాల సంరక్షణ కేంద్రంలో 2024 -25 సంవత్సరానికి 1417 అడ్మిషన్లు ( ఈ సంవత్సరం అక్టోబర్ వరకు 1020 ) జరిగాయి మరియు కొత్త శిశు జననాల స్థిరీకరణ కేంద్రంలో 2024 -25 సంవత్సరానికి 1095 అడ్మిషన్లు ( ఈ సంవత్సరం అక్టోబర్ వరకు 741 ) జరిగాయి.
ఐఎంఆర్ ( ప్రతి వెయ్యి మంది శిశువుల జననంలో మరణాల రేట్ ) :
ప్రస్తుతం రాష్ట్ర సగటు 18 కాగా, జిల్లా సగటు 4 గా నమోదు అయ్యింది.
ఎంఎంఆర్ ( ప్రతి లక్ష మంది గర్భిణుల మరణాల రేట్ ) :
ప్రస్తుతం రాష్ట్ర సగటు 39 కాగా, జిల్లా సగటు 40 గా నమోదు అయ్యింది.
భారీగా ఐఎంఆర్ మరియు ఎంఎంఆర్ ను మన జిల్లాలో భారీగా నియంత్రించ గలిగాం.

**ఆరోగ్య రక్షణ కోసం సమన్వయ శాఖల సమష్టి కృషి**

వేల మంది చిన్నారులు,వేల మంది గర్భిణీల్లో రక్తహీనత సమస్యలు లేకుండా చూడటంలో మరియు పోషక ఆహారం అందించడానికి 13 ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా 2478 అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్యం మరియు విద్యాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నాన్నారు. ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన - డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జిల్లాలో 2024 లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 85.85 కోట్ల ఖర్చుతో 92901 మందికి వైద్య సేవలు అందాయన్నారు. 108 వాహనాలు (40) 104 వాహనాలు ( 33), 102 వాహనాలు (20) ద్వారా సేవలందుతున్నాయని.. 108 వాహనాలకు సంబంధించి రెస్పాన్స్ టైమ్‌ను తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ, సమన్వయం అవసరమని అధికారులకు సూచించినట్లు తెలిపారు. 104 వాహనాల ద్వారా మండలాలకు చెందిన విలేజ్ హెల్త్ సెంటర్లకు మెడికల్ ఆఫీసర్లతో నెలకు రెండుసార్లు స్థానికులకు సేవలందిస్తున్నట్లు మరియు 102 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్లు ద్వారా ఈ సంవత్సరం ఇప్పటి వరకు గర్భిణి స్త్రీలకు సేవలు అందించామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం అర్హులైన వారికిగాను పైగా ఇప్పటివరకు పీఎంజేఏవై కార్డులు పంపిణీ చేశామని అధికారులు తెలిపారు, మిగిలిన వారికి కూడా సత్వరం పంపిణీ చేయాలని అధికారులను లంకా దినకర్ ఆదేశించారు. అలాగే, 70 సంవత్సరాలు పైబడిన వారు1.65 లక్షల మంది లబ్ధిదారులు ఉంటే ఇప్పటి వరకు16 వేల మంది మాత్రమే కార్డులు తీసుకున్నారు, పెద్ద వయస్సు రీత్యా కార్డులను వారి వద్దకే వెళ్లి ప్రక్రియ పూర్తి చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

**విద్యా రంగం :** బేటీ బచావో బేటీ పడావో - 11 నుండి 14 సంవత్సరాల వయస్సు వారు మరియు 15 నుండి 18 సంవత్సరాల వయస్సు వారు మంది బొప్పున గ్రూపులు ద్వారా చదువు ఆవశ్యకత మరియు మంచి చెడు ప్రవర్తన పైన అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**తల్లికి వందనం :** జిల్లాలో లక్షల మంది విద్యార్థులకు కోట్లు సహాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు.

**సమగ్ర శిక్ష అభియాన్ - సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర :** ఎలిమెంట్రీ నుండి సెకండరీ విద్యా వరకు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు చదువుకు అవసరమైన నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ మరియు టెక్స్ట్ పుస్తకాలు, ఆక్స్ఫర్డ్ మరియు ఇతర డిక్షనరీలు, విద్యార్థులకు బ్యాగ్, యూనిఫామ్ , షూ , బెల్ట్ పంపిణీ తదితర సౌకర్యాలు వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సమగ్ర శిక్ష అభియాన్ కు అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిర్వహిస్తున్నారు.

**మన బడి - మన భవిష్యత్తు - పీఎం శ్రీ యోజన:**మోడల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో మరియు 46 పీఎం శ్రీ స్కూళ్లలో విద్యార్థుల ఆరోగ్యం లక్ష్యంగా సురక్షిత త్రాగు నీరు, స్వచ్ఛత కోసం మరుగుదొడ్లు, భవనాల మరియు ఫర్నిచర్ ఆధునీకరణ నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పన ద్వారా విద్యార్థుల ఆరోగ్య భద్రత మరియు పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్వహించ బడుతున్నాయి. 46 పీఎం శ్రీ స్కూళ్లకు 5.62 కోట్లు మంజూరు కాగా, 4.63 కోట్లు విడుదల చేశారు, ఇందులో 3.9 కోట్ల రూపాయలను ఖర్చు చేసి మొత్తం 139 పనులలో అత్యధిక భాగం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.
జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో పీఎం శ్రీ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుంది.త్వరలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది.

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం - పీఎం పోషణ్ :**నాణ్యమైన సన్న బియ్యంతో జిల్లాలో జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 2506 పాఠశాలలో 1.49 లక్షల మంది విద్యార్థులకు వారంలో 5 రోజులు కోడి గుడ్లుతో పౌష్టికాహార మధ్యాహ్నం భోజనం కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం పోషణ తో అనుసంధానంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం మన జిల్లాలో అమలు అవుతుంది.

**స్కూల్ హెల్త్ %౦% వెల్నెస్ ప్రోగ్రామ్ :**ఆరోగ్య మరియు విద్యా శాఖ సమన్వయంతో కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ అమలు కింద హెల్త్ స్క్రీనింగ్, పోషక విలువలతో కూడిన మాత్రలు, ఆరోగ్య పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాలు ముందస్తు వ్యాధినిరోధక చర్యలు ధ్యేయంగా చేపడుతున్నాం.జిల్లాలో విద్యార్థులకు ఈ సేవలు అందుతున్నాయి.

**జవహర్ బాల ఆరోగ్య రక్ష :**విటమిన్ %౫% మరియు %౦% టాబ్లెట్లు సంవత్సరానికి రెండు సార్లు, ఐరన్ మరియు పోషక విలువలు తగ్గి రక్తహీనత ఉన్న విద్యార్థులకు తగిన పోషక విలువలను అందించే కార్యక్రమం జరుగుతుంది.స్వర్ణాంధ్ర సాధనకు సురక్షిత తాగునీరు కూడా ఒక కీలక అంశమని.. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి మొత్తం పరిస్థితిని చక్కదిద్దుకుంటూ ముందుకెళ్లడం జరుగుతోందని, పరిస్థితులకు అనుగుణంగా అధికారులు సరైన సమాచారం, ప్రణాళికలతో సిద్ధం కావాలని సూచించినట్లు తెలిపారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో అమృత్ 1.0 కింద చేపట్టిన పనులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. మిగిలిన పనులు మరియు అదేవిధంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగానూ తాగునీటి సరఫరా ప్రణాళికలు అమృత్ 2.0 సిద్దం చేయాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమల్లోనూ వేగం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.

---

## ప్రతి సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 12:** రుద్రవరం మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇకపై దూరాభారాలు భరించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే సమస్యలు పరిష్కరించే దుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వబడుతుందని, నిర్ణీత గడువులోగా ఆ సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. మండల ప్రజలందరూ ఈ సదవకాశాలను వినియోగించుకొని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ తెలియజేయడం జరిగింది.

## భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** డోన్ మండలంలోని కొచ్చెరువు గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజ్ పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొని, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

## సర్వేలు వేగవంతం చేయండి.

### డి ఎల్ డి ఓ శివారెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 12 :** సచివాలయ సిబ్బందికి ఇచ్చిన అన్ని సర్వేలు వేగవంతం చేయాలని డిడిఎల్ఓ శివారెడ్డి అన్నారు. శుక్రవారం రుద్రవరం మండలంలోని ఎల్లా వత్తుల, కోటకొండ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో భాగ్యలక్ష్మి తో కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వారుసచివాలయం లను తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీ లో భాగంగా అన్ని సర్వేలను సాయంత్రం 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు ప్రజలు అందుబాటులో ఉంటారు. కాబట్టి మీరు ప్రజలవద్దకు వెళ్లి మీకు కేటాయించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా సచివాలయ సిబ్బందికి వారు తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, కార్యదర్శులు పాములేటి, నరసింహా వర్మ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ,జాతీయ రహదారుల నిర్మాణం వాజ్ పేయ్ గారి హాయంలోనే.. ఎమ్మెల్యే సురేంద్ర.

అటల్ బీహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే లు,మంత్రులు.

అటల్ ఆశయం..మోడీతో సుసాధ్యం కార్యక్రమానికి పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్ర.






**కళ్యాణదుర్గం : డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు అనంతపురం జిల్లా కేంద్రంలోని గుత్తి రోడ్డులో భారతరత్న,మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయ్ గారి విగ్రహావిష్కరణలో పాల్గొన్న కళ్యాణదుర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో నేను పాల్గొనడం ఒక గొప్ప అదృష్ట మని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో మంత్రులు,ఎంపీలు సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని పాలొన్నారు.అటల్ బీహారి వాజ్ పేయ్ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లోనే గ్రామీణ రహదారులు,జాతీయ రహదారుల నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారత్యంలో పెద్ద ఎత్తున నిర్మించారని అంతటి గొప్ప వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయ్ గారి శత జయంతి ఈ నెల 25న జరుగుతుండటం,అటల్ - మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా (అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం ) మరియు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బిజెపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి గారి దేశసేవ, దూరదృష్టి,లౌకిక విలువలు,ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన కృషిని స్మరించుకుంటూ,ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా మొత్తం ఆసక్తి కనబరుస్తోంది.ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నుంచి బయలుదేరిన బీజేపీ నేతలు,వాజ్‌పేయి గారి మహాత్మ్యం,ఆయన రాజకీయ నైతికత,పారదర్శకత,దేశంపై పడ్డ అపార ముద్ర గురించి మాట్లాడారు.బంగారు మల్లారెడ్డి,ముప్పూరి దేవరాజు,బీజేపీ కళ్యాణదుర్గం నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి అటల్ బిహారీ వాజ్‌పేయి గారు చూపిన మార్గం నేటికీ కరోడాది ప్రజలకు ప్రేరణ. కవిత్వం,రాజకీయాలు,దేశనిర్మాణం మూడు రంగాల్లోనూ ఆయన చూపిన విలువలు అపూర్వం.అటల్‌జీలా అజాతశత్రువుగా,అందరికీ ఆదర్శంగా నిలిచే నాయకుడు అరుదని భావోద్వేగంగా తెలిపారు.అనంతపురం పట్టణంలో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు బీజేపీ జిల్లా నాయకత్వం,యువ మోర్చా,మహిళా మోర్చా,వివిధ విభాగాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు ఈ సందర్భంగా. కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి అతిథులు,ప్రముఖ నాయకులు పాల్గొన్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భారత రాజకీ యాలలో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి పాత్ర,ఆయన చూపిన పరిపాలనా పద్ధతులు,సంభాషణా శైలి,దేశాభివృద్ధికి వేసిన పునాదులు ఈ రోజుకీ ప్రజల హృదయాల్లో అమరంగా నిలిచే అంశాలేనని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు ముఖ్య అతిథిగా,రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ గారు,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,పభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,రాజేష్ తదితరులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మరియు కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భరోసాతో విరమించిన దీక్షలు సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్





**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** పట్టణంలోని 503 సర్వే నంబర్లు గుడిసెలు వేసుకుని నష్టపోయిన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే కోట్ల భరోసా ఇవ్వడంతో మూడు రోజులుగా జరుగుతున్న దీక్షలను విరమిస్తున్నామని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శిలు నక్కి శ్రీకాంత్ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే జయసూర్య ప్రకాష్ రెడ్డి వారి అధ్యక్షతన జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమం ముందు ఇంటి పట్టాలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులు ఎమ్మార్వో కార్యాలయం దీక్ష శిబిరం నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రీవెన్స్ కార్యక్రమం ముందు కూర్చుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు సిఐటియు నాయకులు చిన్న రహిమాన్,భాస్కర్ రెడ్డి శివరాం,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిరినా, డివైఎఫ్ఐ నాయకులు నక్కి హరి మాట్లాడుతూ పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను గత మూడు నెలల క్రితం తెల్లవారుజాము రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు జెసిబి లతో కూల్చివేయడం చాలా దుర్మార్గమని గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ,ఆర్డీవో అర్హులైన లబ్ధిదారులకు ఎక్కడ మీరు గుడిసెలు వేసుకున్నారో అక్కడే ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని కావున మీరే చెప్పిన విధంగానే మేము నిజమైన లబ్ధిదారులం మాకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పట్టాలు పంపిణీ చేసి మాట నిలబెట్టుకోవాలని మున్సిపల్ పరిధిలో అనేకమంది నిరుపేదలు సొంత ఇల్లు లేక ఉన్న ఇండ్లకు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నో ప్రభుత్వాలు మారిన పేద ప్రజల సొంత ఇంటి కల నేటికీ నెరవేరకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నాయని వారన్నారు. పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులకు కానీ ప్రజా ప్రతినిధులు కానీ చేతులు రావడం లేదు కానీ వందల ఎకరాల ప్రభుత్వానికి భూములను రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. పట్టణంలో ప్రభుత్వానికి చెందిన 503 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని 3.00ఎకరాల భూమిలో పట్టణంలోని శ్రీరామనగర్,వైయస్సార్ నగర్, కొండపేట,చిగురుమానిపేట, పాతపేట కాలనీలకు చెందిన ఇండ్లు లేని నిరుపేదల 100 పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే దొంగల్లాగా వచ్చి పేద ప్రజల గుడిసెలు కూల్చి వేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల సానుకూలంగా ఉందని, ఇళ్లస్థలాలకు సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసిన వెంటనే మీరు సూచించిన విధంగా అర్హులైన వారి గుడిసె వేసుకుని నష్టపోయిన స్థలాల లోనే రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ,పక్కా గృహాలు మంజూరు చేసి వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో సీపీఎం ఆధ్వర్యంలో జరుతున్న దీక్షలను మిరమించారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సి స్టు) సీపీయం పార్టీ ఆధ్వర్యంలో గుడిసేవాసులతో కలిసి మరిన్ని దశలవారీగా పోరాటాలు నిర్వహింస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, , బీబీ, ఇర్ఫాన, మాధవి లతో పాటు గుడిసేవాసులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో లక్షల్లో సీజ్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలలో ఇంటర్నల్ స్క్వాడ్ 23.62 లక్షల విలువ చేసే ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినసహాయ వ్యవసాయ సంచాలకులు పత్తికొండ విజయ మోహన్. ఈ రోజు ఎమ్మిగనూరు, ఎరువుల దుకాణం తనిఖీల్లో భాగంగా ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న కిసాన్ మాల్ 20.86 లక్షలు, శ్రీ మంజునాథ ట్రేడర్స్ 1.67 లక్షలు, మరియు మారుతీ ఫెర్టిలైజర్స్ 1.09 లక్షలు విలువలు చేసే ఎరువులు “ఓ” ఫామ్ ఇన్వార్డింగ్ చేయకుండా బిజినెస్ చేస్తున్నారు కావున అమ్మకాలు నిలుపుదల చేయడమైనది.ఈ కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు ,ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి,మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు, ఎం.శివశంకర్ ,వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

# గుడిబండ పాత్రికేయుల బృందం నుండి రెడ్డి ప్రకాష్‌కు ఘన సన్మానం

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 12:** గుడిబండ:మండలంలోని పంచాయతీ కార్యదర్శిగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన రెడ్డి ప్రకాష్ ఇటీవల అగలి మండలం డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన సందర్భంగా, స్థానిక పాత్రికేయుల బృందం ఆయనకు ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా జరిపిన కార్యక్రమంలో పాత్రికేయులు ఆయన సేవలను ప్రశంసిస్తూ, ప్రజలతో సన్నిహితంగా పనిచేసిన తీరు ఆదర్శంగా నిలిచిందన్నారు. రెడ్డి ప్రకాష్ మాట్లాడుతూ, “ఇది నా బాధ్యతను మరింత పెంచిన సందర్భం. ప్రజల అభివృద్ధే నా లక్ష్యం” అని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో పలువురు స్థానిక జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత.



## విద్యుత్ ఏఈ రాజశేఖర్.

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 12 :** శనివారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంచార్జ్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూరుద్రవరం సబ్ స్టేషన్ క్రింద ఉన్న రైతులకు తెలియజేయడం ఏమనగా శనివారం 13-12-2025 వ తేదీన 2వ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు. కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 05-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది సమయం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన3 గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత రిప్లై ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఉపాధ్యాయుల క్రీడా కార్యక్రమం నిర్వహణ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 12 :** రాష్ట్ర ప్రభుత్వము ఉపాధ్యాయుల క్రీడా పోటీలను నిర్వహణలో భాగంగా రుద్రవరం మండలము మరియు ఆళ్లగడ్డ ఆర్ ఆర్ అకాడమీ క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆళ్లగడ్డ వైవిపిపిఎం ప్రభుత్వ వైపిపిఎం క్రీడా మైదానంలో హెచ్ ఎం వీర రాఘవయ్య ఆధ్వర్యంలో ఈ మ్యాచ్ నిర్వహించడం జరిగినది . ఈ పోటీలలో రుద్రవరం టీచర్స్ మరియు ఆళ్లగడ్డ ఆర్ఆర్ అకాడమీ టీమ్స్ ను ఉపా ధ్యాయుడు మరియు సీనియర్ క్రీడాకారుడు నర్సింహా రెడ్డి బీ సీ హాస్టల్ వార్డెన్ సురేష్,,బాబు నరసింహ క్రీడాకాలను పరిచయం చేసుకొని కాసు వేసి ఆటను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వీర రాఘవయ్య , నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన ఓటమిని తట్టుకునే ధైర్యం సామర్థ్యం కేవలం క్రీడలు ఆడటం వలననే ఇవి ఏర్పడతాయని వారు అన్నారు, వీర రాఘవయ్య ప్రత్యేకంగా బీసీ హాస్టల్ వార్డెన్ సురేష్ గారికి అభినందనలు తెలిపారు బీసీ హాస్టల్లో నుంచి సౌజన్ క్రికెట్ పోటీలకు రాష్ట్రస్థాయి ఖో ఖో హ్యాండ్ బాల్ రెజ్లింగ్ జాతీయ స్థాయి లో బీసీ హాస్టల్ నుంచి ఆడడం వార్డెన్ సురేష్ గారు క్రీడాకారులకు ప్రత్యేకమైనటువంటి ప్రోత్సహిస్తున్నందుకు నా అభినందనలు మరియు కృతజ్ఞతలు అని తెలిపారు. కోచ్ సుబ్బరాయుడు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన శరీర దాడుద్యం ఎప్పుడైతే మనలో ఉంటుందో మనం ఏ పనికైనా విజయం సాధించడానికి శరీరం సహకరిస్తుందని అన్నారు గతంలో క్రీడలు ఆడిన వారు ఉన్నత ఉద్యోగాలలోనూ ఉన్నత పదవులలోనూ కొనసాగుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని మనం వారి బాటలో నడవాలని వారు అన్నారు.రుద్రవరం మండల ఉపాధ్యాయులు ప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయులు బాబు,, దాస్ ,, బాలస్వామి నాగేశ్వరరావు ( యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ) పాల్గొన్నారు.

# విశ్వవ్యాప్త ఆరోగ్య దినోత్సవం



**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** హైకోర్టు ఆదేశాలతో. జిల్లా కోర్టు ఉత్తర్వుల మేరకు, విశ్వవ్యాప్త ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని, నేడు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో, సీనియర్ సివిల్ జడ్జ్ గారైన శ్రీమతి వైజె పద్మశ్రీ గారు, ఈ రోజు ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయంలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యుల వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనాథ వృద్ధులు వికలాంగులకు ఉచిత ఔషధములు, పండ్లు, పలహారంలో పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ నిరాశ్రయులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సయ్యద్ తన్వీర్ అహ్మద్...



**అనంతసాగరం/ఆత్మకూరు: డిసెంబర్12,ప్రజా జ్యోతి ప్రతినిధి :** అనంతసాగరంకు చెందిన సయ్యద్ తన్వీర్ అహ్మద్ ఇటీవల అనంతసాగరం మండల నూతన ఖాజీగా నియమితులైన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా సహకార కో -ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



**గుత్తి డిసెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో స్టోర్ రూమ్ను పరిశీలించగా, అక్కడ గడువు ముగిసిన (ఎక్స్పైరీ అయిన) రాగి పిండి ప్యాకెట్లను గుర్తించారు. వాటిని ఇక్కడ ఎందుకు ఉంచారని ఆమె హెచ్ఎం సుంకన్నను ప్రశ్నించగా, పొరపాటు జరిగిందని, వాటిని ఉపయోగించడం లేదని హెచ్ఎం బదులిచ్చారు. వెంటనే ఆ ప్యాకెట్లను బయట పారవేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం గుడ్లు కనపడకపోవడంతో హెచ్ఎం సుంకన్నను ప్రశ్నించగా, అయిపోయినాయిని సమాధానం ఇవ్వగా గుడ్లు పంపిణీ చేసే ఏజెన్సీ వారిని ఆరా తీశారు. విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ ఇంటి నుంచి క్యారీ తీసుకొచ్చుకోకూడదు మన స్కూల్ లోనే మంచి పోషకమైన భోజనం అందిస్తారని వారు సూచించారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను పంపిణీ




**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోశుక్రవారం రోజు ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన మొత్తం రూ.13, 05,642 ( పదమూడు లక్షల అయిదు వేల ఆరు వందల నలభై రెండు రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ నిధులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత చికిత్సల కోసం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాలను జిల్లా కేంద్రానికి



**గుత్తి డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి న్యూస్) :** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాలను శుక్రవారం పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి,గంగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్అండ్బీ బంగ్లా వద్ద నుంచి జిల్లా కేంద్రానికి తరలించే కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి హాజరై జెండా ఊపి బైక్ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి గాంధీ సర్కిల్ మీదుగా బీసీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు.జైజగన్, జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి,మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమం – కోటి సంతకాల సేకరణలో భాగంగా గుంతకల్ నియోజకవర్గంలోని ప్రజల నుండి సేకరించిన “60,000వేల” పైగా సంతకాల పత్రల వాహనాన్ని వై.యస్

# పార్టీ ఇన్చార్జి ఆదేశాలు పాటించకపోతే ఎంతటి వారికైనా వేటు తప్పదు..దొర హెచ్చరిక.

**అనంతగిరి మండలం. డిసెంబర్ 12. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** తెలుగుదేశం పార్టీ అంటేనే ప్రజా పార్టీ అటువంటి పార్టీ నీడలో బ్రతుకుతూ పదవులు పొందుతూ తెలుగుదేశం పార్టీ పైనేబురదజల్లే కార్యక్రమం కొందరు నాయకులు. కార్యకర్తలు చేస్తున్నారనిఇది తగదని దొర సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి కోటను బద్దలు కొట్టి నాశనం చేయాల నేఉద్దేశంతో పార్టీలో ఉన్న కొందరు వ్యక్తులు కంకణం కట్టుకొని పార్టీ నియమ నిబంధనలు పాటించకుండా సభలు.సమావేశాలకు రాకుండా పార్టీ పదవులు పొంది పార్టీ ఇన్చార్జి ఆదేశాలు లెక్కచేయ కుండా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇన్చార్జి పదవి రెండు రోజుల్లో



ఊడిపోతుందని కొత్త వ్యక్తికి ఇంచార్జ్ పదవి వరిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు పార్టీ నాయకుల దృష్టిలో ఉందని ఎవరు ఉండాలో ఎవరు పోవాలో రాష్ట్ర అధిష్టానం నిర్ణయిస్తుందని శుక్రవారం నాడు అనంతగిరి లో జరిగిన కార్యకర్తల సమావేశంలో అసత్య ప్రచారాల వివరాలను వెల్లడించారు. ఒక వ్యక్తి యొక్క పలుకుబడి మంచితనాన్ని చూసి రాష్ట్ర నాయకత్వం బాధ్యత గల పదవులు అప్పగిస్తుందని అంతేకానీ ఏ పని చేతకాని వారికి బాధ్యతలు అప్పగించదని సమావేశంలో గుర్తు చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారు ఎవరో తనకు తెలుసునని ఇప్పటికైనా సదరు వ్యక్తులు ధోరణి మార్చుకొని పార్టీకి పనిచేయాలని పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే పార్టీ నుండి వేటు తప్పదని హెచ్చరించారు.

# డివిజనల్ స్థాయి జూడో లో రాణించిన మాకోడికి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు.

పదమూడు పథకాలు సాధించిన మాకొడికి హైస్కూల్ విద్యార్థులు.

పాఠశాలకు పదమూడు పతకాలు రావడంపై హర్షాన్ని వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు.

విద్యార్థులను అభినందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్. :డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి).::**నేడు బెళుగుప్ప మండలం జడ్పీహెచ్ఎస్ వెంకటాద్రిపల్లి లో నిన్నటి రోజు జరిగిన డివిజనల్ స్థాయి జూడో లీగ్ పోటీ మ్యాచ్ లో శెట్టూరు మండలం మాకొడికి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు .డివిజనల్ స్థాయిలో జరిగిన ఈ జూడో పోటీలలో పాఠశాలకు మొదటి సారి పద మూడు పథకాలు అందినట్లు ప్రధానోపా ధ్యాయులు శ్రీనివా సులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.గోల్డ్ మెడల్ ఒకటి,సిల్వర్ మెడల్స్ తొమ్మిది, కాంస్యం మెడల్స్ మూడు, మాకొడికి పాఠశాలకు ఒకేసారి మదమూడు పతకాలు వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విద్యార్థు లను ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పీఈటి శిరీష మేడం ను,విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారు,ఉపా ధ్యాయులు ఉమాపతి,నాగిరెడ్డి,ఓబులేసు,ఉషారాణి,ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ప్రత్యేకంగా అభినంది ంచారు.అదే విధంగా క్రీడల్లో మాత్రమే కాకుండా చదువులో నూ కూడా పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా బాగా చదవాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ,ఉపాధ్యాయులు,ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి అభినందించడం జరిగింది.



## ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి లక్ష్యం



**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్ :** బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి నేరుగా ఆయన వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రజా దర్బార్ ముఖ్య పాత్ర పోషిస్తోంది అని. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు తెలియజేసే అవకాశం పొందుతున్నారని, సమస్యలు వేగంగా పరిష్కారం అవుతుండటం పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న , పలువురు నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాఫీగా మండల సర్వ సభ్య సమావేశం




**దువ్వూరు, డిసెంబరు 12 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండలంలో గతంలో పనిచేసిన,చేయవలసిన పనులు అభివృద్ధి పై పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి,మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మరియు మండల స్థాయి అధికారులు,సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి వార్తకు స్పందనతో శుభ్రత పనులు ప్రారంభం

### పిచ్చిమొక్కలపై స్పందించిన అధికారులు



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
12 Dec 2025 - Page 3

జమ్మల బండ హైస్కూల్ పక్కన చెత్తచెదరం - అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 11 :** గుడిబండ :మండలంలోని జమ్మల బండ పంచాయతీలో హై స్కూల్ పక్కన ఉన్న పంచాయతీ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్తచెదరంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి శుభ్రత చర్యలు చేపట్టకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ఈ పరిస్థితి, ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఇది పిల్లల భవిష్యత్తుతో పాటు గ్రామ శుభ్రతను కూడా ...వితం చేస్తోంది. అధికారులు స్పందించకపోతే, మేమే శ్రమదానంగా శుభ్రం ...ల్సిన పరిస్థితి వస్తోంది” అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్పందించి, ...మొక్కలు తొలగించి, చెత్తచెదరాన్ని శుభ్రం చేయాలని వారు పంచాయతీ అధికారులను





**గుడిబండ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** గుడిబండ :మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ హైస్కూల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల విద్యార్థులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల ప్రజా జ్యోతి ప్రచురించిన వార్త ద్వారా ప్రజా సమస్య వెలుగులోకి వచ్చింది.వార్త వెలువడిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే శుభ్రత పనులు ప్రారంభించి, పిచ్చిమొక్కలు మరియు చెత్తను తొలగించేందుకు గ్రామ కార్మికులను రంగంలోకి దించారు.ప్రస్తుతం ఖాళీ స్థలం శుభ్రంగా మారడంతో విద్యార్థులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. “ఇలాంటి చర్యలు ప్రజా సమస్యలపై అధికారుల స్పందనను ప్రతిబింబిస్తాయి,” అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



# అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణకి పాల్గొన్న కళ్యాణదుర్గం జనసేన నాయకులు.

**కళ్యాణదుర్గం బీడిసెంబర్ 12,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** ఈరోజు అనంతపురం జిల్లా కేంద్రంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొని,పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్-25-1924 న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు.అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు.ఈయన బ్రహ్మాచారి.అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది.ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చ్-12-2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజుతో పాటు కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ నుండి జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ గారు,బ్రహ్మసముద్రం వి.హెచ్.రాయుడు, ఆంజనేయులు,కళ్యాణదుర్గం జాకీర్ హుస్సేన్,రపాయి రుహుల్ల,అనిల్ పాల్యం,కుందుర్పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# 7మంది పేకాటరాయుళ్లు అరెస్ట్.

## వారి వద్ద నుండి12,430/- రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ లోకేష్ వెల్లడి..

**కంబదూరు డిసెంబర్:12(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండలంలోని మంద గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న అందిన సమాచారం మేరకు , ఆ స్థావరం పై తన సిబ్బంది తో కలసి శుక్రవారం దాడి చేసి ,అరెస్ట్ చేశామని ఎస్ఐ లోకేష్ కుమార్ మీడియాకు తెలిపారు. 7గురి నిందితులను పట్టుకుని, వారి నుండి 12 వేల 430 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. పేకాట , మట్కా,ఆన్లైన్ బెట్టింగ్ వంటి జూదం వంటి వ్యసనాలను సమూలంగా నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కూలీ కెళ్ళి వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుని సంతోషంగా గడిపి ,ఆర్థికంగా వృద్ధి చెందాలని ఆయన జూదగాళ్లకు సూచించారు.ఇ ండ్లలో మహిళలు పొదుపు గా ఉంచుకున్న డబ్బులు, దాచుకున్న బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి , ఇలా వ్యసనాలకు బానిసై కుటుంబాలను వీధిపాలు చేయకండని ఆయన వారికి హితోపదేశం చేశారు.



మండ లంలో ఏ ఒక్క మహిళ కంటతడి పెట్టకుండా, సంసారాన్ని సాఫీగా జరుపుకోవాలన్న కృత నిశ్చయంతో తాను మండల ంలో పని చేసినంత కాలం విధులను నిర్వహిస్తానని ఆయన చెప్పారు..సామాన్యుడికి న్యాయం ,ఆడపడుచులకు రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే తన వృతి ధర్మంగా ధ్యేయంగా పని చేస్తానని, కావున మండల ప్రజలు ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు.

# సచివాలయం పరిధిలో అక్రమంగా ఇసుక నిల్వ

### సచివాలయం సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కోట్ల





**డోన్ ప్రజా జ్యోతి న్యూస్:** డోన్ మండలం యు.కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ. సచివాలయం పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక విషయం ఆయన దృష్టికి రావడంతో, ఎమ్మెల్యే సచివాలయం సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై అధికారులు అందించిన వివరాలను సమీక్షించిన ఎమ్మెల్యే, సచివాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సేవల నాణ్యతను మెరుగుపరచడం, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పారదర్శక విధానాలను పాటించడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు.ప్రజలు సకాలంలో, నాణ్యమైన, పారదర్శక సేవలు అందుకునేలా సిబ్బంది మరియు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది వేడుకల్లో కామ్రేడ్ ఓబప్ప కి ప్రత్యేక అవార్డు.

## పార్టీ ఉద్యమాల్లో పోరాటాల చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్..ఓబప్ప.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వేడుకల్లో భాగంగా కీర్తిశేషులు కామ్రేడ్ ఎం.ఓబప్ప గారు దాదాపు సుమారు 70 సంవత్సరాలు భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ పార్టీ ఉద్యమాల్లో పోరాటాల్లో మెరుగ్గా పాల్గొని ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఒక క్రమశిక్షణ గల నాయకుడిగా పని చేసి కుందుర్పి మండలం తూముకుంట ప్రాంతంలో మంచి గుర్తింపు పొంది పార్టీకి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ ఎం.ఓబప్ప.అనంతపురం జిల్లా కేంద్రం లలిత కళాపరిషత్ హాలులో జరుగుతున్న సి.పి.ఐ పార్టీ 100 వ సంవత్సరం శతాబ్ది వేడుకల్లో ఓబప్ప గారిని మరొక్కసారి గుర్తు చేసుకుని శతాబ్ది కార్యక్రమానికి అల్లుడు తిమ్మరాజు ను ఆహ్వానించి పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ రామకృష్ణ తన చేతుల మీదుగా జ్ఞాపిక ను అందించడం మరచిపోనీ రోజుగా భావిస్తున్నానని తిమ్మరాజు పేర్కొన్నారు.

# నెల్లూరుకు వచ్చిన వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కం పూడి రాజా కాకాణి తో భేటీ అయిన జక్కం పూడి





**డిసెంబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** మాజీ శాసనసభ్యులు మరియు %హ=జూ% రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఈరోజు నెల్లూరు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో యువజన విభాగం సంబంధించిన కార్యక్రమాలు, యువజన విభాగ కమిటీలు నియామకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా హాజరైన యువజన విభాగ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రివర్యులు మరియు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలుపుతూ జిల్లాలో యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని పార్టీకి యువజన విభాగం పునాదిగా ఉండాలని అన్నారు.

# మెట్టుకూరు శ్రీహరి రెడ్డి ని సన్మానించిన హెల్పింగ్ హార్ట్స్ అధినేత ఆర్.వి.రమణరెడ్డి..



**అనంతసాగరం డిసెంబర్ 12,ప్రజా జ్యోతి న్యూస్ :**లండన్ నుంచి ఇండియాకు విచ్చేసిన సందర్భంగా నెల్లూరులో ఎన్నారై మెట్టుకూరు శ్రీహరి రెడ్డిని హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు ఆర్ వెంకటరమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెట్టుకూరు శ్రీహరి రెడ్డిని ఆర్ వి రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంక్ సహకార సంఘం చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి రాజకీయ వారసులు మెట్టుకూరు శ్రీహరి రెడ్డి ఆర్వి రమణారెడ్డి అభివర్ణించారు. ఈ మండల తెలుగుదేశం పార్టీ యువనేత మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని నిరసన ప్రజా సంఘాల డిమాండ్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 12(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని విద్య, వైద్యం, ఉపాధి రంగాలు మెరుగుపడాలంటే ఆదోని జిల్లాతోనే ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆకాంక్షిస్తూ విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. నాయకుడు ఆఫ్రిది మాట్లాడుతూ వలసలకు నిలయమైన పశ్చిమ ప్రాంత అభివృద్ధి ఆదోని జిల్లాలోనే సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా గా ఏర్పాటు చేయాలి బిజెపి నాయకులు దేశాయ్ గురువు రాజారావు డిమాండ్.




**ఎమ్మిగనూరు డిసెంబర్12 (ప్రజా జ్యోతి):** ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజారావు దయాసాగార్ లు స్థానిక వైయస్సార్ సర్కిల్లో జిల్లా సాధన కమిటీ సభ్యులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ ప్రాంతం రాయలసీమలోని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఉపాధి అవకాశాలు అందుతాయని, ఇక్కడున్నటువంటి ప్రజలు వలసలు పోకుండా సొంత ఊర్లోనే ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. ఆదోని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు పలికారు. ఆదోని విస్తీర్ణత, కొత్తగా ఏర్పాటైన కాకినాడ, ఎన్టీఆర్, కోనసీమ జిల్లాల కంటే పెద్దదని తెలిపారు. జిల్లాగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ కల్లెల శివ, రామలింగ కాసిం తదితరులు పాల్గొన్నారు.

# మరో మహిళతో అక్రమ సంబంధం అధిక కట్నం కోసం భార్యపై దాడి చేసిన భర్తకు 2 ఏళ్ల జైలు శిక్ష

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 12 :** కడప: వై.ఎస్.ఆర్ కడప జిల్లాలోని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భార్యపై క్రూర హింస కేసులో ముద్దాయి ప్రభాకుల వెంకట రామంజనేయులు (43) కు కడప అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించింది. ఈ తీర్పును కోర్టు శుక్రవారం వెలువరించింది.సి కె దిన్నే యూ జి పి ఎస్ సి ఆర్.నెం.376/2022 %- %ఎస్ సి నెం.168/2024

కేసు వివరాలు..అంగడి వీధి, ప్రొఫెసర్ కాలనీ సి ఎం ఆర్ పల్లెకు చెందిన వెంకట రామంజనేయులు, భార్య ప్రభాకుల లలిత ఏ నాగమణిని వివాహం జరిగిన రెండేళ్ల నుంచే మద్యానికి బానిసై, మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని, భార్యను అధిక కట్నం కోసం శారీరకంగా, మానసికంగా హింసించేవాడని పిర్యాదులో పేర్కొంది.2022 అక్టోబర్ 12న మధ్యాహ్నం 1.30 గంటలకు పిర్యాదిదారిని చంపాలనే ఉద్దేశంతో రోకలిబండతో తలపై దాడి చేయగా, ఆమెకు తీవ్రమైన రక్త గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఫిర్యాదు చేసింది.పోలీసు చర్యలు13.10.2022న చింతకొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.15.10.2022న ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. తరువాత చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణవిచారణ సమయంలో:చింతకొమ్మ దిన్నె సి.ఐ బి. బాల మద్దిలేటికోర్టు కానిస్టేబుల్ పుల్లయ్యకోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుసాక్షులను సమయానికి హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించారు.అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీనివాసులు సమర్థవంతంగా వాదించి నేరారోపణలు రుజువు చేశారు.

విధించిన శిక్షలు

జడ్జి రాజశ్రీ శ్రీమతి జి.సి. అసిఫా సుల్తానా గారు తీర్పు ప్రకటిస్తూ:

498(ఎ) ఐ పి సి- 1 సంవత్సరం జైలు ం రూ.10,000 జరిమానా

307 ఐ పి సి - 2 సంవత్సరాలు జైలు ం రూ.10,000 జరిమానా

324 ఐ పి సి -1 సంవత్సరం జైలు ం రూ.10,000 జరిమానా గా శిక్షలను విధించారు.

ఎస్.పి అభినందనలువై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ కేసులో న్యాయాన్ని సాధించేందుకు కృషి చేసిన:

సి ఐ బి. బాల మద్దిలేటికోర్టు కానిస్టేబుల్ పుల్లయ్యకోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీనివాసులు

# గురుగుబిల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ సివేరి దోన్నుదొర ను కలిసి వినతి పత్రం

### అందజేసిన గురుగుబిల్లి గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణ.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 12. ప్రజావరకు జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం గురుగుబిల్లిపంచాయితీ గురుగుబిల్లి గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గురుగుబిల్లి గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ అంతగిరిలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఇన్చార్జి దొరనుకలిసి వినతిపత్రం అందజేశారు. ఇన్చార్జి స్పందిస్తూ పరిశీలించి సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# మేకపాటి శాంత కుమారి కి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి.

### టిడిపి పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం.. అందుకు నిదర్శనం మేకపాటి శాంతకుమారి నియామకం.

### గ్రంథాలయం చైర్మన్ గా నియామకమైన మేకపాటి శాంత కుమార్ కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**వింజమూరు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంలో శ్రీ మేకపాటి శాంత కుమారి గారికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవి వరించింది. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి అయిన ఆమె 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారం కోసం పనిచేసిన ఒదున, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి శ్రీ నారా లోకేష్ గారి ఆశీస్సులతో ఆమెను జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా నియమించారు. పార్టీలో పని చేసిన వారికి వాటంతట అవే పదవులు వస్తాయనే దానికి ఈ నియామకం ఒక నిదర్శనం. ఓపిక, సహనం, ఓర్పు తో పార్టీ విధివిధానాలతో పని చేసే వారిని అధిష్టానం గుర్తిస్తుంది. మేకపాటి శాంత కుమారి గారికి పదవి రావడం పట్ల ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పార్టీలో ఇంకా అనేకమంది కష్టపడిన వారు ఉన్నారని వారికి కూడా త్వరలోనే మంచి గుర్తింపు వచ్చే పదవులు వస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.


# ప్రత్తిపాడు సిహెచ్సి లో న్యాయ అవగాహన సదస్సు




**కాకినాడ జిల్లా డిసెంబర్ 12( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే కార్యక్రమం ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా అధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్ బుగత శివ ప్రభుత్వం నుండి ప్రజలకు అందే ఉచిత వైద్యం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాల కోసం అవగాహన కల్పించారు. ఏటా డిసెంబర్ 12 న యూనివర్సల్ హెల్త్ డే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. దీనిని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచారం చేస్తుంది. డిసెంబర్ 12 అన్ని దేశాలు తమ పౌరులకు సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలని పిలుపునిచ్చే ఐక్యరాజ్యసమితి తీర్మానం యొక్క మొదటి వార్షికోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య,డాక్టర్ డింపుల్ గ్రేస్, డాక్టర్ వినీల, డాక్టర్ రఘురాం, డాక్టర్ రోజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కడపలో ఎల్ ఆర్ ఎస్ -బి పి ఎస్ పై ఓపెన్ ఫోరమ్

### కడప ప్రజలకు రెగ్యులరైజేషన్‌కు ఉత్తమ అవకాశం : కమిషనర్ మనోజ్ రెడ్డి



కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లానింగ్ అధికారులు మరియు వార్డ్ ప్లానింగ్ %డ% రెగ్యులేషన్ సెక్రటరీస్‌తో ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన (ఎల్ ఆర్ ఎస్) మరియు (బి పి ఎస్)లను ప్రజలకు పూర్తిగా చేరవేసేలా, అవగాహన కల్పించేలా అధికారులు చురుకుగా పనిచేయాలని సూచించారు.నగరంలో ఉన్న అనధికార లే-అవుట్లు, అనుమతులులేని భవనాలు రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ఇదే అత్యంత అనుకూలమైన అవకాశం అని కమిషనర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో స్కీమ్ ముగిసిన తర్వాత ఇలాంటి అవకాశం మళ్లీ లభించకపోవచ్చని హెచ్చరించారు.ప్రతి ఇంటికి, ప్రతి లే-అవుట్కు ఈ సమాచారాన్ని స్పష్టంగా చేరవేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా, బి పి ఎస్ స్కీమ్‌లో కడప నగరం లో తొలి అభ్యర్థి అయిన చిన్నపరెడ్డి గారికి స్వయంగా కమిషనర్ మనోజ్ రెడ్డి రెగ్యులరైజేషన్ సర్టిఫికేట్‌ను అందజేశారు.గురుగుబిల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ సివేరి దోన్నుదొర ను కలిసి వినతి పత్రం అందజేసిన గురుగుబిల్లి గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణ. అనంతగిరి మండలం. డిసెంబర్ 12. ప్రజావరకు జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్ అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం గురుగుబిల్లిపంచాయితీ గురుగుబిల్లి గ్రామం వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గురుగుబిల్లి గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సూర్యనారాయణ అంతగిరిలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో ఇన్చార్జి దొరనుకలిసి వినతిపత్రం అందజేశారు. ఇన్చార్జి స్పందిస్తూ పరిశీలించి సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# రబీ సీజన్ పంటకు వేరుశనగ విత్తన పంపిణీ..



**కంబదూరు డిసెంబర్: 12(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండలానికి రబీ సీజన్ పంట కాలానికి కె -6 రకం వేరుశెనగ విత్తన కాయలు 500 క్వింటాళ్లు, టి సి జి ఎస్ రకం వంద క్వింటాళ్లు విత్తన కాయలను ఉన్నతాధికారులు కేటాయించారని ఏవో మహేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు.క్వింటాళ్ల ధర 9200 రూపాయలు ఉండగా, 40 శాతం సబ్సిడీ తో 5520 రూపాయల ధరకు ప్రభుత్వం ఇస్తుందని ఆయన చెప్పారు.అర్ధ ఎకరా లోపు ఉన్న రైతులకు 1 బస్తా, ఎకరా లోగా ఉన్న వారికి 2 బస్తాలు , ఎకరా పైబడి ఉన్న రైతన్నలకు 3 బస్తాల చొప్పున పంపిణీ చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అందజేస్తామని ఆయన అన్నారు.ఆసక్తి కలిగిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన మండల రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, దండా వెంకటేశులు, కన్వీనర్ శివన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల మారుతి, ఆలయ ధర్మకర్త గాజుల హనుమంత రాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కే రోజు హైవే రోడ్డు పై రెండు బైక్ ప్రమాదాలు.







**సీతారామపురం డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** మండలంలో హైవే రోడ్డు పూర్తయిన తర్వాత రోడ్డు ప్రమాదాలు ఎక్కువైతున్నాయని ప్రజలు వాపోతున్నారు.శుక్రవారం ఒక్క రోజే ఎల్విఆర్ కాలేజ్ సమీపంలో బైక్ అదుపుతప్పి నెమళ్లదిన్నె కి చెందిన ఓ వ్యక్తి బైక్ అదుపుతప్పి ప్రమాదం జరిగింది. అలాగే గంధంవారిపల్లి గ్రామానికి చెందిన అతను సీతారాం పురం వైపుగా వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి రోడ్డు(1 67బి )పక్కన ఉన్నా సూచిక బోర్డు ను ఢీ కొని అతనికి స్వల్పం గా గాయాలపలయ్యారు.పగటి పూట వేళలోనే ప్రమాదాల జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంక రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే ఎక్కువున్నాయని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. 167బి హైవే రోడ్డు పై కొన్ని ప్రాం తాల్లో కొన్నిసార్లు లైట్లు వెలగకం లేదని వాటి వలన మరింత ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మండలంలో హైవే రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన తర్వాత రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. హైవే అథారిటీ చెందిన అధికారులు ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాదాలు జరగకుండా నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలి: యూటిఎఫ్...




**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్, డిసెంబర్ 12,ప్రజా జ్యోతి :**యూటీఎఫ్ అనంతసాగరం మండల మహాసభ శుక్రవారం ఎస్ సి కాలని స్కూల్ నందు జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం యాప్ ల భారం పెంచిందని అన్నారు.కావున ఉపాధ్యాయుల మీద బోధ నేతర పరిహారం తగ్గించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యపై నిరంతరం యుటిఎఫ్ పోరాడుతుందన్నారు. 2012 డీఎస్సీకి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ పరీక్ష పెట్టడం దారుణం. టెట్ విధానం ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్ సి కమిషను వెంటనే నియమించాలని డిఏ బకాయిలను చెల్లించాలని అన్నారు.అనంతరం నూతన యూటీఎఫ్ అనంతసాగరం మండల కమిటి ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా వద్ది బోయిన వెంకటేశ్వర్లు రెడ్డి, మండల అధ్యక్షులుగా ఎ స్ .తిరుపతయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ సాదిక్, కోశాధికారిగా నాయబ్ భాషలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేము పెంచలయ్య,యుటిఎఫ్ మాజీ నాయకులు ఎన్ నరసింహులు,యూటీఎఫ్ సీనియర్ నాయకులు వలిహమ్మద్, ఖాజా రసూల్,ఆ ర్ కృష్ణయ్య, కె మహేష్ ,శ్రీనివాసులు,బి.ఆనందరావు, నాయబ్ జానీ,రహంతుల్లా, అల్తాఫ్ భగత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు వెంకయ్య మృతి బాధాకరం....బాబు



**ఉదయగిరి డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మన్యం పెద్ద వెంకయ్య ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి బదులు బలమైన వర్గాల వారికి తీరనిలోటు అని టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా 74 మందికి చెక్కుల పంపిణీ..!

### సీఎం సహాయనిధి ద్వారా రూ.65 లక్షల చెక్కుల అందజేత..!

### లబ్ధిదారుల ముఖాల్లో వెలిగిన వెలుగు- కూటమి ప్రభుత్వం మన మంచి ప్రభుత్వమని కితాబు..!







**వింజమూరు డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం 74 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 65 లక్షల రూపాయల ఆర్థిక సహాయంను గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ...గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాల పట్ల మానవతా భావంతో ముందడుగు వేసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమందికి జీవనాధారం కలిగే విధంగా సహాయం అందిస్తున్నారని తెలిపారు.వైద్య చికిత్స ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న అనేక కుటుంబాలు ఈ సహాయంతో ఆర్థికంగా కోలుకుని మళ్లీ జీవనోపాధి వైపు అడుగులు వేస్తున్నాయని, ఈ మహత్తర సేవా కార్యక్రమం వల్ల వేలాదిమంది నిరుపేద ప్రజలు ఇప్పటివరకు లబ్ధి పొందారని గర్వంగా పేర్కొన్నారు.అలాగే, గత ప్రభుత్వంలో ప్రజలు ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎప్పుడూ చూడలేదని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అవసరమైన చోట వెంటనే ఆర్థిక సహాయం అందించి నిజంగా ప్రజల ప్రభుత్వం అనే పేరుకు తగిన విధంగా పనిచేస్తోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు కూడా ముఖ్యమంత్రి గారి సహాయ నిధి ద్వారా తమ కుటుంబానికి ఒక పెద్ద ఆధారంగా నిలిచిందని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, కూటమి ప్రభుత్వమునకు అభినందనలు తెలిపారు.

# టెన్త్ విద్యార్థులకు యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ.

దాతలు... మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్తూరు సుమన్ బాబు...

. కార్యదర్శి సయ్యద్ భాషా.

. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య.

. కృతజ్ఞతలు తెలిపిన యూటీఎఫ్ నాయకులు మహేష్, వెంకటేశ్వర్లు, పేరాల శ్రీనివాసులు, భోగ్యం శ్రీనివాసులు.



**సీతారామపురం డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ హై స్కూల్స్ మరియు మోడల్ స్కూల్, కె జి బి వి పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ రాష్ట్ర శాఖ రూపొందించి ప్రచురించిన ఎస్.ఎస్ .సి టెక్ట్స్ పేపర్లు ఉచితంగా ఇవ్వాలనే మండల శాఖ నిర్ణయం మేరకు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ?14500 ఆర్థిక సహాయం చేసిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ముత్తూరు సుమన్ బాబు, మరియు కార్యదర్శి సయ్యద్ భాష, ఎడమ తిరుపతయ్య కి యుటిఫ్ సీతారామపురం తరుపున ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్తూరు సుమన్ మాట్లాడు తూ.... విద్యార్థులు కష్టపడి చదివి స్కూలు కు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు .విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం ఎంతో గొప్ప విషయమని , విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని యూటీ ఎఫ్ నేతలు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షుడు ఎం.మహేష్ , ప్రధాన కార్యదర్శి గొడ్లవేటి వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య జిల్లా కౌన్సిలర్ పేరాల శ్రీనివాసులు, భోగ్యం శ్రీనివాసులు, దాతలు ముత్తూరు సుమన్, సయ్యద్ భాషాలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

-యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్.



**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** బోధనేతర కార్యక్రమాల పేరుతో నిరంతరం ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం పులివెందులలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చుమని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖ కమీషనర్ కు గతంలో ప్రాతినిధ్యం చేస్తే, విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చలేమని గతంలో ప్రభుత్వం పేర్కొనిందన్నారు.. స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధించాల్సిన ఉపాధ్యాయులను రోజుకో స్కీమ్ పేరుతో ఒత్తిడి తీసుకువస్తూ ఆదివారాలు, రెండవ శనివారాలు, పండుగ సెలవులలో పని చేయించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా ఇబందికి గురిచేస్తున్నారని విమర్శించారు. 10వ తరగతి ఉత్తీర్ణత 100% పేరుతో ప్రతిరోజు సాయంత్రం పరీక్ష నిర్వహించి మార్కులు అప్లోడ్ చేయాలని ఒత్తిడి చేయడం ద్వారా మానసిక వేధింపులకు గురి చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల ప్రభుత్వం ఇచ్చిన సెలవులను సైతం, 220 పని దినాలు ఉన్నా రెండవ శనివారం పనిచేయాలనే నిబంధన పెట్టి, పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన అకడమిక్ క్యాలెండర్ను విద్యాశాఖ అమలు చేయని వింత పరిస్థితి ఉన్నదని వాపోయారు. విద్యాశాఖ అధికారులు వత్తిడితోపాటు కొన్ని జిల్లాల కలెక్టర్లు ఉపాధ్యాయులపై రకరకాల స్కీమ్ లను అమలు చేస్తున్నారని, లేకుంటే షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను 3 నుండి 5 కి.మీ. దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలకు మ్యాప్ చేశారని, అలా మ్యాప్ చేసిన విద్యార్థులకు రవాణా భత్యం చెల్లిస్తామని చెప్పిన విద్యాశాఖ జిఓ ఇచ్చి కూడా ఆచరణలో రకరకాల నిబంధనలు పెట్టి విద్యార్థుల సంఖ్యను కుదించడం సరి కాదన్నారు. మ్యాప్ చేసిన విద్యార్థులందరికీ రవాణా భత్యం చెల్లించాలని డిమాండ్ చేసారు. టెట్ నుండి 2010 కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను మినహాయించాలని పాత తాలూకా కేంద్రాలలో నిరసన ర్యాలీలు చేపట్టడంతోపాటు డిసెంబర్ 18 న జిల్లా కేంద్రాల లో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు చెరుకూరి శ్రీనివాసులు, ఎస్. ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, తొండూరు మండల కన్వీనర్ ఎస్.రమేష్ బాబు, చక్రాయపేట మండల కన్వీనర్ బోడసాని రవిశంకర్, వేముల మండల కన్వీనర్ కన్నె రాజశేఖర్, సింహాద్రిపురం మండల కన్వీనర్ కాయపాటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల డిసిసి బ్యాంక్ ను సందర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం %ఒ% పోరుమామిళ్ల డిసిసి బ్యాంక్ ను శుక్రవారం నాడు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు. అనంతరం బ్యాంకు లో రైతులకు ఇస్తున్న సబ్సిడీ లోన్లు గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసి రెడ్డి రవీంద్రారెడ్డి,ఆరవ శ్రీనివాసులు రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి ,కల్లూరి జగ్గిరెడ్డి ,పోతిరెడ్డి , అక్కి దాసరి రమణ, బొప్పాపురం రఘునాథ రెడ్డి, కట్టమూరి శిరీష్ కుమార్, బోవిల్ల నరసింహారెడ్డి, ఉప్పత్తి సుబ్బారెడ్డి,గాజాల వెంకటరత్నం,మల్ రెడ్డి నవీన్ రెడ్డి మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక :

తహసిల్దార్ ఐ విజయశ్రీ




**శిరివెళ్ళ : డిసెంబర్ 12 ప్రజా జ్యోతి –** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ విజయ శ్రీ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రైతులు వివిధ రెవెన్యూ పౌరసరపరా రీ సర్వే వంటి సమస్యలు గల వారు స్థానికంగా రెవెన్యూ కార్యాలయంలో అర్జీలు ఇచ్చుకోవచ్చునని సూచించారు. ఉదయం 10 గంటల నుండి అర్జీలు స్వీకరించేందుకు తాసిల్దార్ అందుబాటులో ఉంటారని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## గుమ్మనూరు ఈశ్వర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి,పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి ఈశ్వర్ స్వగృహం నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## బాపట్ల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల సమావేశం



**బాపట్ల డిసెంబర్ 12 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** బాపట్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గ్లోరియా ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయ సమావేశం జరిగింది. ప్రజా సేవలు, భూ పరిపాలన, పట్టణ–గ్రామీణ సమస్యలు, రాబోయే ప్రభుత్వ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో తహశీల్దార్లు సలీమా, డి. వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి పాల్గొని సంబంధిత విభాగాల పనితీరును వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు విభాగాల మధ్య సమన్వయం బలోపేతం చేయాలనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూప్రజా సమస్యలను రాజకీయ పరిమితులు లేకుండా తక్షణమే పరిష్కరించేందుకు రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్, పంచాయతీ రాజ్ విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. భూమి వివాదాలు, ఆర్ఓఆర్ సేవలు, ధృవపత్రాల జారీ, మురికి కాలువలు, డ్రైనేజీ సమస్యలు, పట్టణ ప్రయాణ సౌకర్యాలపై వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాబోయే ప్రభుత్వం నిర్వహించే సామూహిక సేవా కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సేవలపై సమీక్షలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని ఆర్డీవో అధికారులకు సూచించారు. సమావేశంలో వివిధ పార్టీ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు.

ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్

**అనంతసాగరం, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి ప్రతినిధి :**నెల 21 నుంచి 23వ తేదీ వరకు జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు అనంతసాగరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ అధ్యక్షతన పల్స్ పోలియో కోఆర్డినేటర్స్ సమన్వయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జరిగే దేశవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పల్స్ పోలియోలో పాల్గొనాలని అన్నారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది, మండల అధికారులు ప్రజలతో మమేకమై చిన్నారులకు పల్స్ పోలే చుక్కలు వేయాలని అన్నారు. ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేత విద్యార్థులతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నాం

## నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ సమావేశంలో పాల్గొన్న.. మారంరెడ్డిపల్లి సొసైటీ ఛైర్మన్ సోమనబోయిన రాజశేఖర్.



**సీతారామపురం డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్):** నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి అధ్యక్షతన నెల్లూరులోని కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లి సొసైటీ ఛైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సభలో మరంరెడ్డిపల్లి సొసైటీ అభివృద్ధి కొరకు పలు విషయాలు సభ చర్చలో ప్రస్తావించారు. అనంతరం మర్యాద పూర్వకంగా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ధనుంజయరెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ ప్రాంత రైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ధనుంజయ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. సొసైటీ తరుపున కొత్త స్టోరేజ్ రూమ్ మంజూరైనందని మారంరెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ తెలిపారు.

## వైసిపి రాష్ట్ర యువ నాయకులు జక్కంపూడి రాజా, భూమన అభినయ్ రెడ్డిలను కలిసిన సీతారామపురం వైసిపి యువ నాయకుడు పాలగిరి ముద్దుకృష్ణమరాజు





**సీతారామపురం డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ఐదు జిల్లాల జోనల్ ఆత్మీయ సమావేశం తిరుపతిలోని డీపీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున పిలుపుమేరకు సీతారామపురం మండలానికి చెందిన నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పాలగిరి ముద్దుకృష్ణమరాజు ఆధ్వర్యంలో యువత పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో యువత పాత్ర ముఖ్యమైనదని ప్రతి ఒక్కరూ పట్టుదలతో వైయస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రిగా చేసుకునేలా పనిచేయాలన్నారు. రాబోయే జగనన్న 2.0 ప్రభుత్వంలో యువతకు ప్రాముఖ్యతను కల్పిస్తూ జగనన్న పాలన ఉంటుందని కావున యువత మరింత ఉత్సాహంతో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని రాష్ట్ర నాయకులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం వైసిపి యువ నాయకులు సరస్వతి నారాయణ రాజు, ఓంకారం పవన్, షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి శాంతకుమారికి సముచిత స్థానం కల్పించిన టిడిపి అధిష్టానం.

జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా మేకపాటి శాంతకుమారి నియామకం

హర్షం వ్యక్తం చేసిన ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటరత్నం నాయుడు





**ఉదయగిరి డిసెంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్) :** నెల్లూరు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ గా ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంత కుమారి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా మేకపాటి శాంతకుమారి నియామకం పై ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటరత్నం నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి ఆమె కృషి చేస్తారని, తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రతిఫలం ఉంటుందని గుర్తుచేస్తూ మేకపాటి శాంత కుమారికి కామేపల్లి వెంకటరత్నం నాయుడు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం మధ్యాహ్న భోజనం... ఎంఈఓ టు కాటంరెడ్డి




**అనంతసాగరం డిసెంబర్ 12,ప్రజా జ్యోతి :**వంద రోజులు ప్రణాళికలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు సెలవు దినాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయనున్నట్లు ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని గిరిజన గురుకుల పాఠశాల, ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం నుంచి వంద రోజులు ప్రణాళిక అమలు చేయనున్నారని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు రోజు ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు అదనపు క్లాసులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి ఒంటి గంట వరకు రెండు సబ్జెక్టులపై అదనపు తరగతులు జరుగుతాయని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు భోజనం చేశాక ఇళ్లకు పంపుతామని తెలిపారు. మండలంలోని పది పాఠశాలల్లో వంద రోజులు ప్రణాళిక పక్కాగా అమలు చేస్తామని తెలిపారు.

# దోమకాటు ఆరోగ్యానికి చేటు

## మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి.



**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** దోమకాటు ఆరోగ్యానికి చేటు అని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి అన్నారు. బద్వేల్ మండలం బాలాయపల్లెలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ,జ్వరాలు రాకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, దోమల ద్వారా మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి, బోధకాలు వ్యాధి వస్తుందన్నారు. ఈ దోమలు పుట్టకూడదు, కుట్టకూడదన్నారు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో సమృద్ధిగా మందులున్నాయన్నారు. నయం కానీ మొండి వ్యాధులు కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో నయమవుతున్నాయి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయల డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ జోష్నా, ఏఎన్ఎం రాములమ్మ ,హెడ్మాస్టర్ విజయభాస్కర్, ప్రజలు పాల్గొన్నారు.

# చాగలమర్రి పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**చాగలమర్రి , డిసెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ ) :** చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు.కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి వివరించి వినతిపత్రాలను సమర్పించారు. 200కి పైగా అర్జీలు రావడంతో, ఎమ్మెల్యే ప్రతి ఒక్క అర్జీని వ్యక్తిగతంగా స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ:

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.
ప్రతి సేవను సమయానికి, ఇబ్బందులు లేకుండా అందించడం మా బాధ్యత.
ప్రతి సమస్యను విని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.
ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాం అని స్పష్టం చేశారు.
అదనంగా, చాగలమర్రి మండల అభివృద్ధిపై ముఖ్య నిర్ణయాలను ప్రకటించారు:
చాగలమర్రి అభివృద్ధి ఫండ్స్ తెలిపారు. 12 గ్రామాలకు విలేజ్ హెల్త్ క్లీనిక్ బిల్డింగ్ కోసం మొత్తం ?4.42 కోట్లుమొదటి విడత %చీ=జు+ూ% కింద రోడ్లకు ?2.57 కోట్లు
రెండో విడతగా ?2.60 కోట్లు మంజూరు అళ్లగడ్డలో అభివృద్ధి ముఖ్య ధ్యేయం అని తెలిపారు."అళ్లగడ్డలో వైసీపీ నాయకులు నాపై, రామ్మోహన్ నాయుడు మీద ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని%®% ఇంకోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం" అని వైస్సార్సీపీ నాయకులకు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపీటీసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి కుమార్ ,జెట్టి సాయి , జెట్టి సురేష్ , మండల అధ్యక్షుడు అలాంసా గారి మౌలాలి , టైలర్ ఖాదర్ భాష , రియాజ్ , బారిక్ చామల్ , హనీఫ్ , కొలిమి షరీఫ్ , కొలిమి హుస్సేన్ వలి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## కార్యకర్తలతో చమర్తి సమీక్ష సమావేశం



**రాజంపేట డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ఇంటికి చేరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని,ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించాలని,ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు %్ఞ% ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్ ఇన్చార్జులు,యూనిట్ ఇన్చార్జులు,గ్రామ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రామాపురం, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :** విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలని రామాపురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నప్పుడు రాసుకున్న నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసుకుంటున్న నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సరిగా రాసుకుంటున్నారా లేదా అనే అంశంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న నీటి వసతి, పాఠశాలలో పారిశుధ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తగు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తుండగా స్వయంగా తనిఖీ చేశారు.



# రితేష్ రెడ్డి దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి రితీష్ రెడ్డి హామీ

**బద్వేల్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్) :** శుక్రవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించిన కార్మికులు.ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ బద్వేల్ పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతూ ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారని ప్రధానంగా పారిశుధ్యేతర పనులు నిర్వహిస్తున్న 15 మంది పారిశుధ్య విభాగ కార్మికులను పారిశుధ్య పనులకు కేటాయించాలని, రక్షణ పరికరాలు అయిన కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, బట్టలు అందించాలని, గత 17 రోజుల సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, చెత్త తరలించు వాహనాల మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేయించి, ఇన్సూరెన్సులు రెన్యువల్ చేయాలని, వాహనాల మరమ్మత్తుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, పెండింగ్ లో ఉన్న ఒక నెల హెల్త్ అలవెన్స్ మంజూరు చేయాలని, చనిపోయిన అదనపు కార్మికుడు దియ్యాల చిన్న వెంకటయ్య కుటుంబంలో ఉపాధి కల్పించాలని, అకారణంగా తొలగించిన డైలీ వేజ్ కార్మికులైన యశ్వంత్, సూరిబాబులను పనిలోకి తీసుకోవాలని, మరియు తదితర కార్మిక న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆయనకు తెలియజేశారు. స్పందించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కె.రితీష్ రెడ్డి గారు కార్మికుల సమస్యల పరిష్కారానికి గౌరవ కమిషనర్ గారితో ప్రత్యేకంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎ ఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్,రూరల్ కార్యదర్శి ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు చాప్పలి సుధాకర్, యూనియన్ అధ్యక్షులు యన్. సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు డి.హరి, ఉపాధ్యక్షులు డి.దేవమ్మ,యన్.పాలయ్య కార్యదర్శులు పి.శ్యామ్ ప్రవీణ్,జి. శ్రీనివాసులు,కోశాధికారి కె.శివ కుమార్ కమిటీ సభ్యులు జి.క్రిష్ణయ్య,కె.గురువరప్రసాద్, కార్మికులు ఏ.బాబు, కె.విజయ్, డి.చంద్ర, డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్లలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజా దర్బార్

## ఫిర్యాదులు స్వీకరణ, సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు



**బాపట్ల డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ %-% సీపీపీ (పి-4) కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్%-%(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. మౌలిక వసతులు, మున్సిపల్ సేవలు, రహదారులు, డ్రైనేజీ, హౌస్ ట్యాక్స్, రేషన్, వెల్ఫేర్ పథకాలు, విద్యుత్, పింఛన్లు, ఆరోగ్య సంబంధిత అంశాలపై అనేక మంది వినతులు సమర్పించారు. ప్రజలు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, వెంటనే సంబంధిత శాఖల అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఏ సమస్యను కూడా వాయిదా వేయకుండా ప్రాధాన్యతగా పరిష్కరించాలంటూ అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు నేరుగా నా దృష్టికి వస్తాయి. ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యే వరకు మానిటరింగ్ చేస్తాం. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలననే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, కేసు వారీగా ఫాలోఅప్ చేసి నివేదికలు సమర్పించాలంటూ సీపీపీ( పి-4) టీంను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, సీపీపీ(%ూ%-4) సభ్యులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన స్పందనకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి దర్బార్లు నియమితంగా నిర్వహిస్తామని తెలిపారు.

# కడప జిల్లా అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను అభినందించిన నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు



**డిసెంబర్ 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శుక్రవారం న్యూఢిల్లీ లో నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి ఆనంద్ శేఖర్ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశమై, వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధిలో భాగంగా అమలు చేస్తున్న స్వర్ణ కడప, స్మార్ట్ కిచెన్, ఆర్గానిక్ మార్కెటింగ్, అంగన్వాడీలలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య నిర్వహణకు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని, మరియు ఇతర పథకాల వివరాలను, వాటి ప్రగతిని నీతి ఆయోగ్ ఉన్నతాధికారులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా, జిల్లాలో వినూత్నంగా అమలవుతున్న పథకాల అమలు నిమిత్తం రూ. 7.50 కోట్లు మంజూరుకు నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు.జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ లక్ష్యమన్నారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా స్థానిక నాయకులు,అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని చమర్తి తెలియజేసారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,విజన్ - 2047 సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరి తాళ్ళు

## గుంతకల్లు నియోజకవర్గం నుంచి 60000 పైగా సంతకాల పత్రాలను జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాలయానికి పంపిణీ

## . మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామరెడ్డి



**గుంతకల్లు డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ప్రజల సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరి తాళ్ళు అని,ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గంలో చేపట్టిన ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన వచ్చిందని వైకాపా గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని ప్రజల నుండి "60,000వేల" పైగా సంతకాల పత్రాల చేపట్టడం జరిగిందని అన్నారు. మెడికల్ కాలేజ్ ను ప్రైవేటీకరణ చేస్తే కూటమి ప్రభుత్వం మేడలు వంచైనా ఆపుతామని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలను మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించారు. దానిలో ఏడు తయారైనవి మిగతా కాలేజీలో పూర్తి కాలేదని వాటిని ప్రైవేటీ కరణ చేయడానికి కూటమి ప్రభుత్వం పూనుకున్నారని మండిపడ్డారు. అనంతరం కోటి సంతకాల పత్రాల వాహనాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి పంపిం చేందుకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జింకల రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఖలీల్, బజీద్, నియోజక వర్గ సాయి పోగు వీరేష్, వై.యస్.ఆర్.సి. పి నాయకులు, పట్టణ మరియు మండల అధ్యక్షులు, కౌన్సిలర్ లు,వార్డు ఇంచార్జి లు,అనుబంధ విభాగాల నాయకులు, మైనారిటీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com